Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

సూర్యనారాయణ, అత్తలూరి

సుగుణమణి

బెజవాడ, 1923

Record no. 201

Sūryanārāyaṇa, Attalūri

Suguṇamaṇi

Bejavāḍa, 1923

Record no. 201

SUNDARAYYA VIGNANA KENDRAM

1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

సూర్యనారాయణ, అత్తలూరి.

సుగుణమణి / అత్తలూరి సూర్యనారాయణచే రచియింపఁబడి ప్రచురింపఁబడినది.- 2. కూర్పు.- బెజవాడ : వాణీ ముద్రాక్షరశాల, 1923.

(4), 61, 2 p. ;17 cm.

Record no. 201

Sūryanārāyaṇa, Attalūri.

Suguṇamaṇi / Attalūri Sūryanārāyaṇacē raciyimpam̐baḍi pracurimpam̐baḍinadi.- 2. kūrpu.- Bejavāḍa : Vāṇī Mudrākṣaraśāla, 1923.

(4), 61, 2 p. ;17 cm.

Record no. 201

35 mm microfilm

Image placement: IA (IIA) IB IIB

Date filming began:

సారస్వత నికేతనము

వేటపాలెం

పుస్తకము పేరు [illegible]

గ్రంథకర్త [illegible]

పుస్తకము సంఖ్య 3511 వర్గ సంఖ్య

3511

సారస్వత నికేతనము, వేటపాలెం.

గ్రంథసంఖ్య. 3511

గ్రంథమును యిందు క్రింద కనపరచిన తేదీలోపల

వాపసు యివ్వవలెను.

శ్రీ

సుగుణామణి.

ఇయ్యది

పుండరిక మాహాత్మ్యము, శృంగార నైషధసారము

మున్నగు గ్రంథముల

కర్తయగు

ఆలూరి సూర్యనారాయణచే

రచియింపఁబడి ప్రచురింపఁబడియె.

రెండవకూర్పు. 1000.

బెజవాడ

వాణీ ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

1923

[కాపిరైటు.] [వెల రు 0-8-0.]

రెండవకూర్పు పీఠిక.

గ్రంథ నిర్మాణమున కాదిని సుగుణమణి రచించి ప్రచురించితి. దానిం దిలకించి యాంధ్ర సోదర సోదరీమణులు తగు విధమున గారవించుట మూలముగ నన్ను బ్రోత్సహించిన వారలయిరి. తత్కారణంబున నుత్సాహ భరితుండనై పౌండరీక మాహాత్మ్యముఁ బ్రకటించితి. శృంగార నైషధ సారమును బ్రచురింపనుంటి. కర్మఫలమును బూర్తి యొనరించితి. సుగుణ మణి ద్వితీయ ముద్రణ మొనరించితి. తొల్లిటివలె ముందు గూడ నాదర ముంచుచుండినయెడల వేగంబ తక్కుంగల గ్రంథములఁ గూడ గాంచగలరు. నా గ్రంథముల విషయమున సాయ మొనర్చిన సహృదయులకుఁ గృతజ్ఞతా పూర్వకముగ నంజలుల ఘటించు చున్నాఁడను.

ఇట్లు,

ఈమని. గ్రంథకర్త.

మొదటికూర్పు పీఠిక.

సంఘమను మహా వృక్షము దురాచారములన్న తెగుళ్లను బొంది నిర్జీవముగాఁ బోవుచున్న యీసమయమున సాంఘిక నవలలను నౌషధరాజములఁ బ్రయోగించినఁగాని తొల్లింటి వికాసమును వహించి చూపఱుల కానంద దాయకమై ఫలపత్రపుష్ప విలసితమై, యోగ్యమైనదై యుండఁజాలదు. ఈ విషయమును గ్రహించి పెక్కురు సాంఘిక దురాచారములను ఖండించుచు సంఘమునకుఁ బలు తెఱంగుల మహోపకారములను గావింపఁ గడంగిరి. నేను నాశక్తి కొలఁది ప్రయత్నింతమని యెంచి స్వసామర్థ్యమునైన గుర్తింపక గ్రంథ రూపమున వెలువరించితిని. ఇందు సాంఘిక దురాచారములుగా నుండిన యమిత వ్యయము, వృద్ధవివాహము, కన్యాశుల్కము, డాంబికము మొదలగువానివలనఁ గలుగు ఫలితములను గనుపరచితిని. నాకు గ్రంథ రచన కిదియే ప్రథమప్రయత్నమగుటనిందుఁ గొన్ని స్ఖాలిత్యము లుండవచ్చును. కవి పుంగవులు వానిని మన్నింతురు గాక. నాగ్రంథమును శ్రద్ధతోఁ దిలకించి తమ యభిప్రాయముల నొసంగిన కవి కుంజరులకును బత్రికాధిపతులకును నాయభివందనముల నందించుచున్నాఁడను.

ఇట్లు సుజనవిధేయుఁడు,

ఈమని,
1—12—1918 }

అత్తలూరి సూర్యనారాయణ,
గ్రంథకర్త.

యోగ్యతాభిప్రాయములు.

శ్రీరాజాగారి తావున నాస్థాన పండితులుగా నుండిన రామకృష్ణ కవులు తెలిపినది.

బ్రహ్మశ్రీ అత్తలూరి సూర్యనారాయణ గారికి—

అయ్యా, మీసుగుణమణి చేరినది. గ్రంథము నిర్దుష్టముగాను శైలి మృదుమధురముగాను, కల్పన సమంజసముగాను గలవు.

పిఠాపురము,
5-10-18. }

రామకృష్ణకవులు.

బహుళనాటక ప్రబంధ కర్తలగు తిరుపతి వేంకట కవులలో నొకరగు చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి గారు తెలిపినది.

అయ్యా, మీ సుగుణమణియందు మూఁడు ప్రకరణముల వఱకు బ్రత్యక్షరము జదివితిని. కథాసందర్భాదుల యందు సర్వవిధములఁ బేరు సార్థకమగునటు లున్నదనుటకు సందియము లేదు.

కడియము
౨౬-౧౦-౧౮ }

గ్రహింపుడు.
వేంకటశాస్త్రి,
శతావధాని.

గుంటూరు పురోన్నత పాఠశాలోపాధ్యాయులుగా నుండిన మల్లాది వేంకట సోమయాజులు గారు తెలిపినది.

ఆయ్యా, తాము నాకుఁ బంపిన తమ పౌండరీక మాహాత్మ్యమును, సుగుణమణియను నవలను, సాంతముగాఁ జూచినాఁడను. పౌండరీకమాహాత్మ్యము సావధానముగఁ బఠించినచోఁ దన్మహిమంగాంచఁ గల బుద్ధివైభవమును, సుగుణమణిం జదివినచో సుగుణమణిత్వ ధర్మమును, రెండు గలరన్నట్లు సరస కథాసంవిధానముచేతను మృదుపద గుంభితమాధుర్యముచేతను, మీయీ గ్రంథము లలరారుచున్నవని నా యభిప్రాయము. ఇవి బాలురకు బఠనీయ గ్రంథములుగా నుండఁదగిన పాత్రత సర్వవిధములఁ గలిగియున్నవి.

గుంటూరు,
8-3-23. }

ఇట్లు,
మల్లాది వేంకటసోమయాజులు.

మద్రాసు. ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక.
(౬ సంపుటము ౧ సంచిక)

ఒక బ్రాహ్మణుఁడు కలిమిగల కాలమున నొడలు మరచి పెద్దకూఁతు పెండ్లికై వరశుల్కమును మితిమీఱి నిచ్చి శుష్కదరిద్రుఁడై రెండవ కూఁతును ద్రవ్యాశచే మూఁడు కాళ్ల ముదుసలి కంటఁగట్టి గ్రహించిన శుల్కధన మత్యేతరమేయైన నద్దాని నత్యల్పకాలముననే వ్యయపఱచి దైవికముగ సతీసుతులఁ గోల్పోయి తుదకు బశ్చాత్తాప మొందుట యిందలి కథాంశము. దీనివలన నెంతనీతిని లోకులు గ్రహింపఁగలరో యంతయు నీచిన్నిపొత్తమున నిమిడి యున్నది.

మద్రాసు - ఆంధ్రపత్రిక.
(౮—౧౦—౧౮)

ఆత్మవంచకుల పరిణామమును, దురాచార దుష్ఫలమును, సుగుణమణి యను నవలయందుఁ బాఠకులకు హృదయంగమముగ గ్రంథకర్త వర్ణించి యుండెను. ముందుగతి నాలోచింపక విచ్చలవిడిగ ధనవ్యయ మొనర్చి డాంబికతత్పరుడై కుటుంబనాశనము చేసిన విశ్వనాథశాస్త్రి శీలమును, ఇతరుల తృప్తికొఱకై సత్యమును, ఆత్మభావమును, ఆవలఁ ద్రోసి ఆత్మవంచకులై ప్రవర్తింపక కష్టము లెన్ని వచ్చినను సత్యమునందును సన్మార్గమునందును క్షేమము కలదని విశ్వసించి యట్లు ప్రవర్తించిన ఆనందరావుని యుత్తమమార్గమును, మనుష్య జీవితము నేది కలుషితము చేయునో జీవితము నేది సార్థకము చేయునో పాఠకులకుఁ దెలుపగలదు.

శ్రీ రాజా మంత్రిప్రెగడ భుజంగరావు బహద్దరుజమీందారు గారు తెలిపినది.

మ॥ జనసంఘంబునఁ గాలువెట్టిన దురాచార ప్రభూతంబుఁ జే
కొని, తోడ్తోబసివట్టకుండఁ గనుముక్కుం గోసి, దుర్నీతులన్
వినకుండ న్వచియింపకుండ జెవులన్ వ్రేల్నాలుకం ద్రుంచిమిం
చినమోదం బిడునిట్టిగ్రంథములె వాసింగూర్పనేఁ గోరెదన్

ఏలూరు }
౧౬—౩—౨౦ }

ఇట్లు,
రాజా యమ్. భుజంగరావు

గ్రంథ విస్తరభీతిచే మిగిలిన యభిప్రాయముల బ్రకటింప జాలనందులకు మన్నింపప్రార్థితులు.

సుగుణమణి.

మొదటి ప్రకరణము.

ఈసభ కాహ్వానింపఁబనిలేదు.

ఒకనాఁటి మధ్యాహ్నసమయమున హేమపురమునందు నెండలు తీవ్రముగాఁ గాయుచుండెను. అయ్యది వేసవి కాలము. అందునను మధ్యాహ్నసమయము. ప్రభాకరుఁడు గగనమధ్యమున రౌద్రాకారుఁడై నిప్పులఁ గురిపించుచుండెను. విహంగములు తమతమ నెలవులయందు దాగి తీక్ష్ణమగు నాతపతాపమును నివారించుకొనుచుండెను. జంతుజాలములు దాహనివారణకై పలుతావుల కేగినను జలమునుగాంచలేక పరితపించుచుండెను. వాపీకూపతటాకాదులు వేసవికాలమగుటవలన జలరహితంబులై యుండెను. మానవులా సమయమున గృహములందుఁ జేరి శీతలోపచారంబులచే దపనబాధను నివారించుకొనుచుండిరి. వేసవికాలము నరపశుపక్షి మృగాదుల కన్నిటికిఁ గష్టదాయకమనియే చెప్పవచ్చునుగదా!

ఇట్టిసమయమున నాపురమునందు మంగళతూర్యము
లును, వేదాధ్యయనంబులును, నృత్యగీతాదిధ్వనులును, మృ
దంగాది వాద్యములును, దిక్కులఁబిక్కటిల్లఁ జేయుచుండెను. ఈ
రవము లాగ్రామమునందలి విశ్వనాథశాస్త్రిగారి భవనాంత
రాళమునుండియే బయలు వెడలినవి. ఈతఁడు తన జ్యేష్ఠపుత్రి
కకు నతివైభవముతో వివాహముఁ జేయుచుండెను. బంధు
వులు చాలమంది వచ్చియుండిరి. వధువు నవవత్సరప్రాయముఁ
గలిగి ప్రేక్షకులకు వరునికంటెసౌందర్యమునం దీమెయేమించు
నని తోఁచుచుండెను. వరుఁడిఱువదియైదేండ్ల వయస్సుఁగలిగి
పట్టపరీక్షయందుత్తీర్ణుఁడై యుండెను. చూచువారలు వరుఁ
డును సుందరుఁడనియే తలంపక మానరు. నాఁడు సదస్యమ
గుటచేఁ బలువురు బ్రాహ్మణులు వారిభవనంబునకు విచ్చేసి
యుండిరి. వారిలో వేదాధ్యయనము క్రమముఁ దప్పకుండ
నుడువువారును, పిట్టకబురులు వచించువారును, పనస లుచ్ఛ
రించువారును, శాస్త్రిగారిదాతృత్వమును బొగడువారునుండిరి.
సదస్యసమయమందు వారివారికిం దగినటుల యథాశక్తిని
వస్త్రములను రూప్యములనొసంగి సత్కరించిరి. భూసురు
లును వరుని సన్మానమునకు సంతసమును వెలిఁబుచ్చుచుండిరి.
నూతనవధూవరులు భూసురాశీర్వాదములం బడసిరి. సదస్య
క్రియా కలాపము పూర్తియయ్యెను. వెంటనే శాస్త్రిగారి
యిష్టానుసారము విప్రులు భోజనశాలకరుదెంచిరి. అక్కడి

శాకములు భక్ష్యములు మొదలుగాఁగల నానా విధాహారం
బులు తృప్తియగునటుల భుజించిరి. ఎవ్వరు నా పెండిలినిఁగూరిచి
యేలోపమును లెక్కించుటలేదు. కాని దూరదృష్టిగల పండిత
వర్యులు "తమకుఁదగినటులఁగాక ధనమునితవ్యయమును జేయు
వారు తుదకు ద్రవ్యహీనతఁ బలుబాములఁబడుట తథ్యము"
అనినుడువుచుండిరి. శాస్త్రిగారి కుత్సితస్నేహితు లీపెండ్లిని
గూరిచి "వార్షసమయమునందు వ్యయముఁ జేయక ద్రవ్యము
నిలాతలంబునఁ బూడ్చిపెట్టినవారిహలోకమును వీడునప్పుడు
తమతోఁగైకొనిపోవుచుండిరా? బ్రదికిననాలుగుదినములయిన
నిష్టమువచ్చినటుల స్వేచ్ఛగా ధనమును వ్యయమొనర్చి పలు
సుఖముల ననుభవించుట యుత్తమమని యటులశాస్త్రిగా
రాచరించుచుండిరిగాన వారు ధన్యతములు" అనినుడువు
చుండిరి. శాస్త్రిగారిస్నేహితు లుత్సాహముఁ గలుగునటు
లేవిధముగా ధనవ్యయమొనర్చుట యుత్తమమని నుడువుచుం
డిరో వానినెల్ల నెఱవేర్చుటచే నాతనిని స్తోత్రముఁజేయువారు
మిక్కుటముగానుండిరి. ఎవరినిఁజూచిన నింత వైభవముగా
వివాహ మిదివఱకెక్కడను జరిగియుండుటఁజూడలేదని వచిం
చుచున్నారు. వియ్యంకునకు నేలోపమును రాకుండు
నటుల జరుపుచున్నందునను, వారికిజరుగవలసిన నడవడులు
వారి యిష్టాను సారమాచరించుటచేతను, నల్లునికోరిక సను
సరించి వేయినూటపదార్లు లగ్నసమయమునఁగట్నమొసఁగు

టవలనను, ఇంక నిప్పటికాలపువారలకుఁదగిన పడకకుర్చీలు, డ్రాయరులు, బెంచీలు, రజతభాజనములు మున్నగాఁగలసామానుల నొసంగుటచేతను, బంధువులు శాస్త్రిగారిని బొగడుచుండిరి. నాలుగవనాఁటి సాయంసమయమున మేజువాణికిఁ దగు నేర్పాటులు సేయఁబడెను.

ప్రథమమునందు గానవిద్యాప్రవీణుఁడగు శ్యామల పండితుఁడాసభాస్థాన మలంకరించెను! ఈయన యీకాలపు వారివలెఁ గృత్రిమరాగములఁ బాడక శాస్త్రసమ్మతముగాఁ బాడఁగలసమర్థుఁడు. మృదంగాదిపరికరములు శ్రుతిసమ్మతముగాఁగుదుర్చుకొనిరి. పండితుఁడు పాటపాడనారంభించెను. ఆతనిగాన ముత్కృష్టమైనది. ఆగానమువంటిగానమును మన మెన్నఁడును వినియుండము. ఆగానము సర్వజనాదరణీయమును వర్ణనాతీతమును నై చెలువారుచుండు. అట్టిగాన రసామృతమా సభయందు వెల్లివిరియుచుండెను. రసజ్ఞులుగ్రోలుచుండిరి. అందలి మాధుర్యమును గుర్తెఱుఁగఁజాలనివారుగాయకుఁడు తలఁద్రిప్పుననియు, వదన మాసమయమందు వికారముగా నుండుననియు, నెవరికిఁదోఁచినట్టుల వారాయనకు వర్ణనలు కల్పించుచుండిరి. ఈసభకుఁ బెక్కుమంది యువకులు వచ్చియుండలేదు. కొందఱు వృద్ధులు వచ్చియుండిరి. కొందఱు పండితుఁడు పాడునప్పుడు తాళము వేసియు, మఱికొందఱు రాగాలాపముఁ జేయునప్పుడు లక్షణము సరిచూచుకొనియు,

వేఱొకకొందఱు లయయుఁ, బల్లవియు, రాగములును సక్రమముగా నుండుటచే నాతని శ్లాఘించుచునుండిరి. నాలుగుగంటలకు సభ ముగింపఁబడెను. పదఁపడి విశ్వనాథశాస్త్రి పసిఁడిపళ్ళెరమునందు ద్విశతరూప్యములనిడికొని పండితునకు సమర్పించెను. ఆతఁడారూప్యముల నమందానందముతో నందికొనియుచిత మర్యాదలు జరిగినపిమ్మట నాతఁడు వెడలెను.

పిదప వారకాంతలు రావింపఁబడిరి. వీరువచ్చుటకుఁబూర్వమే పెక్కండ్రు యువకులు, గొందఱు పెద్దమనుష్యులాసభాస్థలము నలంకరించిరి. వేశ్యలు నాట్యమారంభించి తమసహజ విలాసంబులను వెల్లడించుచుండిరి. చూపఱుల దృక్కులన్నియు వారలపైఁ బ్రసరించెను. వానినిఁ ద్రిప్పుకొనుటకు వార లశక్తులయి యుండిరి. సభ్యులమనంబు లా వేశ్యల దృగ్విలాసపాశంబులచే బంధింపఁబడియెను. వారు కృత్రిమములగు శృంగార వీరకరుణాది రసములను, వైపరీత్యముగలయభినయములను, జూపుచున్నను జూపఱులమోహా మిసుమంతయు నంతరింపక పెంపొందుచుండెను. వేశ్యలుతమ యొక్క కల్పితశృంగారములను, దుర్భావములనుబోధించు నీతిబాహ్యములగు పాటలను, మదనవ్యాపారమునకుఁ దగినయభినయములను, జారులహృదయములను జిక్కుకొనఁ బొనుపఁ జాలిన క్రేగంటిచూపులను బ్రేక్షకులపైఁబఱపుచు వారలను మోహాబ్ధిఁ బడఁద్రోయుచుండిరి. పత్రికలయందును సభల

యందును వ్రాయఁబడునట్టియు, నుడువఁబడునట్టియు, తీర్మానములమాటఁదలఁచియైనను పెండ్లివేళల వారలఁ బిలుచుటవలన నెట్టి యనర్థములుమూఁడునో గ్రహింపఁజాలక యప్పుదెచ్చియైనను విజ్ఞానదూరులు వారలను బిలుచుచుందురు. ఆ మేజువాణియందు సుగంధద్రవ్యవాసన లవ్వారిగాఁ బయలువెడలుచుండెను. అయ్యెడ శృంగారము మూర్తీభవించి తాండవమాడుచున్నటులఁ దోఁచుచుండెను. ఆ శృంగారము సరసహృదయానందదాయకముగాకపోయినను బామరజనహృదయరంజకముగా నుండెను. వార లెంత కాలము నాట్యమును జేసిరో యంతదనుక నొక్కసభ్యుఁడైనను లేవక యెంత ప్రొద్దుపోయినదియు గ్రహింపఁజాలక జంత్రపుబొమ్మలపగిది నూరకచూచుచుండిరి. రాత్రి పదిగంట లయ్యెను. మేజువాణి ముగించిరి సంగీత సభకంటె నీమేజువాణికిఁ బెక్కురుసభ్యులు వచ్చియుండిరి. అందుఁ జాలమంది యనాహూతులే. ఈసభ కాహ్వానింపఁబనిలేదు. ఇది యేమూలజరిగినను జూపఱు లధికముగా వచ్చుచుండుట కెట్టియాటంకములును వారలకుఁ గలుగవు కాఁబోలు! కొంత తీవఱకు సుగుణవంతులుగానుండినవారలు నేఁడు గన్పఱచిన కపటమోహమునకు దాసులై నిజమనినమ్మి తమ ధనముల నేలపాలుజేసిన దురదృష్టవంతులుకొందఱు గలరు. ఇట్లు పూటకొకసభయుఁ, జిత్రములును, వినోదములు నగు ప్రదర్శనములు శాస్త్రిగారి ధనవ్యయముచేఁ బ్రతి

దినమునందును జరుగుచుండెను.

మాసముక్రిందటనే యొకధనికునియొద్ద నాలుగువేలు ఋణముఁజేసి వివాహమునకు వలయు సామగ్రినంతయు సమృద్ధిగాఁ దెచ్చియుండుటచే నే పదార్థమునకుం గొదువ లేకపోయెను. ఇటుల సుఖముగాఁ నైదుదివసములు గడచెను. అప్పగింతలు మొదలయినవి జరిగినపిమ్మట వారివారికిం దగినటుల నుచితరీతిని బంధువు లందఱకు విలువగల పుట్టములు సమర్పించి వారి మన్ననలకుఁ బాత్రుఁడయ్యెను. అందఱకును వలయు ప్రయాణసౌకర్యముల నేర్పాటుఁజేసి తగినరీతిని వారల నంపెను. ధనమును లక్ష్యముసేయక నిటుల విచ్చలవిడిగ వెచ్చపెట్టి వివాహమును మహాపరిభవముగా ముగించెను.

రెండవ ప్రకరణము.

అన్యాయార్జిత విత్తము సమూలముగ నశించును.

వివాహము జరిగినపిమ్మటఁ గొంత కాలము గడచెను. ఒకదినము మధ్యాహ్నసమయమున స్వగృహాంతర్భాగంబున విశ్వనాథశాస్త్రి చెలికానితోఁ నేదియో ప్రసంగించుచుండెను. ఆ తరుణమునం దిరువురు విప్రు లయ్యెడకుఁ జనుదెంచిరి. వారలకుఁ దగుమర్యాదలు జరిగినపిమ్మట వారిలో

ప్రథముఁడును శాస్త్రియు నీక్రిందివిధమున సంభాషింప నుద్యుక్తులైరి.

విశ్వనాథశాస్త్రి—మీ గ్రామనామం బెయ్యది? తమ రే కార్యముకొఱకై యిటకు విచ్చేసితిరి. తమవృత్తాంతము సవిస్తరముగాఁ దెలియఁజేయవలయునని కోరుచున్నాఁడను.

ప్రథముఁడు—మా నగరము కృష్ణానదీతీరమునందలి విజయవాడ. నా నామధేయము రామశాస్త్రి యందురు. నేను వివాహసంబంధముంగూర్చి తమతో ముచ్చటింపఁదలఁచి యిటకు వచ్చితిని. విజయవాడయందు సుప్రసిద్ధులయిన సత్యనారాయణగారు కలరు. ఆయన యానగరమున విద్యాధికుండగుటచే నక్కడివార లాతని కధికగౌరవమును జూపుచుందురు. ఆతనిమాటయనిన నటనుండువార లధికభక్తితో జవదాఁటకుందురు. వారికి భూస్థితి యధికముగాఁ గలదు. ఆయనకు మీతనయ నిచ్చెదరాయని నేను మిమ్ములఁ బ్రశ్నింపవచ్చితి. ఇట్టి సంబంధము కుదురుట తమ యదృష్టమని తలంచెద. వారిసుగుణము లీప్రాంతములవారికిఁ జక్కఁగాఁ దెలియుటచేఁ బ్రతిదివసమునందును దమపుత్త్రికల నిచ్చెదమనెడు కబురులు వచ్చుచున్నవి. కాని తమయొక్క ప్రఖ్యాతి వారు వినియుండుటచే వారి పురోహితుఁడనగు నన్నును, స్నేహితుఁడగు నీతనిని దమసన్నిధానమున కంపియున్నారు. ఇట్టియదృష్టము మీకుఁదక్కనన్యుల కలవడుట

నాయుద్దేశము కాదు. సత్యనారాయణగారు సమ్మతించినచో సంతోషపూర్వకముగాఁ దమపుత్త్రికల నిచ్చుటకనేకులు సంసిద్ధులై యున్నారు. ఈ యుక్తసమయమును మీరు వృథాసేయక సమ్మతింతురని తలఁచెదను.

ఇంతవఱకు శాస్త్రి శ్రద్ధాళుఁడై యామాటలను వినుచుండెను. తన రొండినుండి దిఱికించుకొనిన పొడుముకాయను జేతఁగైకొని యొక చిటికెడుపొడుమును నాసికారంధ్రములు పూడునటుల వికటధ్వనిఁ జేయుచు బుఱ్ఱుఁ బీల్చెను. రామశాస్త్రి చేయిఁజాపఁగ నే(నిత్యమును వారలు సేయుసంజ్ఞ లేగనుక) దానిని గ్రహించి యాతఁడు చేతిలో ముక్కుపొడివేయుటయు నాయన యాఘ్రాణించుటయు జరిగినవి. విశ్వనాథశాస్త్రి యాలోచనానిమగ్నుఁడయి తనలోనిట్లు వితర్కించుకొనుచుండెను. "నాస్థితియంతయు లోకులు బాగుగా గ్రహించియుండలేరు. నా రహస్యమితరులకెట్లు తెలియును? మున్ను నాపెద్దకుమార్తెపరిణయముంగూర్చి పలువురు నాతనయ నిమ్మని యడుగుటకై నిత్యము వచ్చియుండిరి. ఇప్పుడన్ననో నాకుమారి మణియైన సుగుణమణి నిమ్మని యడిగినవారలు లెక్కకొక్కరైనను గానుపింపరయిరి. ఇందుచే నాకమిత దుఃఖము కలుగుచుండెను. నేటికి వీరు నాపాలిఁటి భాగ్యదేవతలవలె నాచెంతకువచ్చి యున్నారు. ఇఁక బెట్టుజేయుట తగదు" అని తలంచెను. ఇటుల మఱిన్నియో విధముల నాలోచనఁ జేసి తుదకు రామశాస్త్రిగారితో "అయ్యా,

మాతనయనుజూచి వారికి విశదపఱచుడు. మేమల్లునిఁజూచుటకై తగువారలను బంపెదము" అనియెను. రామశాస్త్రి యందు నకు సమ్మతించెను. సుగుణమణి తండ్రిని భోజనమునకై పిలిచి వెళ్లినది. వార లిరువురును భుజించివచ్చుటచే వారలను దోడ్కొనిపోవకయే విశ్వనాథశాస్త్రి వెడలెను. శాస్త్రిగారు భోజనముఁ జేయుసమయమందు వారిపూర్వపు స్థితిగతులు తెలిసినవారెవరైన వచ్చియుండినచోఁబూర్వముకంటె నిప్పుడు తక్కువస్థితి యందుండెనని చెప్పియుందురు. సాయం సమయమున రామశాస్త్రియు నాతనిసహచరుడును స్వగ్రామమునకు బ[…] నాలుగవ దివసమునఁ గుమారుఁడగు నానంద[…]డగునొక శ్రోత్రియుని, వరునిఁజూచునిమిత్తము […]శాస్త్రి తగునేర్పాటుజేసెను. ఆయనయాజ్ఞ[…]కతేగిరి. అటకు రెండవదినమునకే చేరఁ[…]సిన వన్నియుఁ బూర్తిగా గ్రహించి […]మగు హేమపురమునకుఁ జేరఁ […]వారలిద్దఱును విశ్వనాథశాస్త్రియు […]గుఱించి సంభాషించుచుండిరి.

[…]ందరావు—తండ్రీ! నేనునుడువఁబోవువృత్తాంతము […]శ్రద్ధతో గమనింపుఁడు. ఇందేమాత్రము లోపము జేసినను నుడువశక్యముగాని దుఃఖముసంభవించుట నిక్కువము. నామాటలయందు లేశమైన నసత్యము లేదు. నేను

వచింపునదియంతయు నుమ్మాటికిసత్యమనినమ్ముఁడు. వరుఁడు కాఁదలఁచిన సత్యనారాయణ యొక్కవయస్సేఁబది వత్సరము లుండునని నెఱసినయాతనిగడ్డము, నడేతీరునఁ గలమీసము, ముడుతలు వడినకాయము, శరీరదౌర్బల్యము లివియే చెప్పక చెప్పుచున్నవి. ఆతనికిదివఱకు రెండువివాహములుజరిగి భంగమయ్యెను. చూచుటకు నందమూ లేదు. శరీరము నీలవర్ణముఁ గలిగియున్నది. దీర్ఘకాయుఁడు. ఆతనిఁజూచినమాత్రమున నొక విధమయిన భయమావహించుట సహజము. స్థిరాదాయము కొంచెము గలదు. విద్యయన్ననో నాతనియెడ నభఃపుష్పము. జ్ఞానము, వివేకము, మర్యాదయు నాతనియందభావము. క్షేమమడుగు ప్రశ్నలకుఁ బ్రత్యుత్తరములు చెప్పకయే మూగవానిపగిది సంభాషణరహితుఁడై మాకుజరుగవలసిన సన్మానముఁ జేయక మూఢునివలె నుండెను. మీతో నాబ్రాహ్మణుఁడు నుడివినవన్నియు నసత్యములు. విద్యయే లేనివానికి గౌరవము గలుగుటయెట్లు? అట్టిమందుని కిచ్చుట శ్రేయోదాయకముకాదు: మీరుకోరినటుల ఖర్చులకుఁగానుమనకుసహస్రమిచ్చుటకు వారలొప్పుకొనిరి. తను రీవిత్తముకొఱకు సర్వసుఖములనుఁ బడయగోరు తమతనయను నరకకూపమునం ద్రోయకుఁడని ప్రార్థించుచున్నాను. ఈ రూకలను మనము స్వీకరించినచోఁ దనయను విక్రయించినట్లగునుగదా! అటులమ్ముట మనవంటివారికిందగునా? ప్రస్తుతము లేవడియందున్న

మాట సత్యమే. ఐనను రుచ్యమని మాంసము తిననట్టుల యన్యాయార్జిత విత్తము వాంఛింపనగునా? లోకులు మనలను దూషింపరా? ఏవిధముగాఁ జూచిన నీతనికిచ్చుటతగదు. పెద్దలయిన తమ కింతగాఁ జెప్పినందులకు నన్ను మన్నింపుఁడు.

ఆనందరావు సద్గుణవంతుఁడు, దూరాలోచనఁ జేయఁగలసమర్థుఁడు. ఎప్పుడునాతఁ డసత్యమాడి యెఱుఁగఁడు. నడవడియందు శ్రేష్ఠమయినదానినే యాతఁడు ప్రేమతో నాచరించుచుండును. ఓర్పుగలిగి కష్టములసరకుసేయని ధైర్యశాలి. తండ్రిసేయు వ్యభిచారముచే నష్టమయిన యాస్తిని గూర్చియు, నతనిదుర్మార్గములవలనఁ గలిగిన యపఖ్యాతిని గూర్చియు, డాంబికపు వ్యయములను గుఱించియు నప్పుడప్పుడు శాంతముగాఁ దండ్రిమనసు నొప్పింపకుండునటుల నేర్పుతో నానందరావువచించుచుండును. ఆతరుణమునఁ దనపైఁదండ్రియాగ్రహపడుటనుజూచి యానందరావు దుఃఖించుచుండును. ఇతనియందు సహచరులకు దయయు, నమ్మకముఁగలదు. సహజరీతినివిమర్శనగాఁదండ్రికతఁడు చెప్పదలఁచినదంతయుస్పష్టముగా వచించుటకు నిశ్చయించుకొనెను. అసత్యమాడివివాహము నాపఁ గలనని యాతనికిఁ దెలియకపోలేదు. కాని యసత్యమునందు మహాపాతకము గలదనియు, దుర్మార్గమునందు క్షేమము లేదనియు నాతని తలంపగుటచే యథార్థమునే సదా యాడుచుండును.

శాస్త్రి కుమారునిపైఁ గ్రోధమును వహించి "నేను నా యిచ్ఛవచ్చినటులఁ జేసియే తీరుదును. నన్నెవరు నడ్డుపెట్టఁజాలరు. నేను నీకన్న జ్ఞానవంతుఁడనని తలంచుము. నీవుమూర్ఖుఁడవగుటచేనందఱునీవలెమూర్ఖులని తలఁచియుందువు. లోకులు నిన్నెటుల నూహించుచున్నది నీవు తెలిసికొనుటలేదు. నీవుపశుసమానుఁడవని నేనుఘంటాపథముగానుడువఁగలను. ఇట్టి నీమాటలు నేను సహింపఁజాలను." అని వచించెను.

ఆనందరావు శాంతమును వహించి "ప్రియజనకా! నేను పశుసమానుఁడనే యని తలంచుఁడు. నామాటల గమనింపక వాత్సల్యమును వీడి మీర లీపగిది నాసోదరిని నాతని కిచ్చుటకంటె కూపంబునం బడద్రోయుట ఘోరపాపము కాఁజాలదు. ప్రాయమేఁబదివత్సరములు. విద్యయుసద్గుణము నాతనియందుశూన్యము. సౌందర్యము మృగ్యంబు. బుద్ధిపూజ్యంబు. ప్రాపంచక వ్యవహారములయందే నిసుమంతయైనఁ బ్రవేశము లేనియట్టి పశుతుల్యునకుఁ బుత్రిక నిచ్చినచోఁ గాకిముక్కునకు దొండపండుఁ గట్టిన సామ్యమగును. వివాహ ఫలము చిరకాల మనుభవింప దగినది. జీవిత పర్యంత మాలుమగలు సుఖముగాఁ గాలము గడుపవలసియుందురు. తమక్రోధముచే నామె కట్టిసుఖప్రాప్తిలేకుండఁ దీవ్రదుఃఖాగ్ని హోత్రమునం ద్రోయకుఁడు. తదుపరి మనమెంత చింతించినను లాభ మిసుమంతయైనఁ గలుగఁబోదు. కార్యము జరుగకపూర్వమే దీర్ఘా

లోచనఁ జేసి యాచరించుట సజ్జన లక్షణము. కార్యము జరిగి పోయినపిమ్మటఁ జేయఁదగిన దేమియుండును? ఇప్పుడే తమరు శాంతచిత్తముతోఁ బరికింపుఁడు. దురాశలను బురికొల్పి, దుర్మరణము లోనఁగూర్చి, ధనమానములను బోఁగొట్టి, రాజ్యనాశమునుగావించి, సుఖతరమార్గములను గంటక సమన్వితములుగఁ జేయునది యీ క్రోధమే. దీనిప్రభావ మద్భుతము. దీనిచే బాగుపడిన వాఁడెవ్వఁడున్నాఁడు? దుర్యోధను బురికొల్పి కురువంశనాశనమును జేయింపఁగలిగినది యీ క్రోధమేకదా! ఇట్టి క్రోధమును దమచెంతఁ జేరనీక పరికింపుఁడు. ఈరొక్కముచే మనము యావజ్జీవము సుఖింపఁగలమా? అన్యాయవిత్తమును గడించి ప్రాసాదాంతరాళంబుల నివసించు ధనికుని కంటె న్యాయమార్గ మవలంబించి యొక్కరికేనియు నపాయముఁ గలుగఁ జేయక పర్ణకుటీరమునందు నివాసముఁ జేయు నిరుపేదయే ధన్యుఁడుగదా! వానిజీవన ముత్తమమయినది. వానిని భగవంతుఁడు సదా ప్రేమించుచుండును. వాఁడు సద్గతి నొందుట కెట్టియాటంకమును గలుగదు. దూరాలోచన లేని కార్యము తుద కనర్థదాయకము. స్వార్థమునకై యితరులనువిక్రయింపఁజూచుట పశువిక్రయమువంటిది. మఱియునన్యాయార్జితవిత్తము సమూలమ్ముగనశించు. దానిచే జీవించువారల జన్మముకంటె వాయసజీవనము శ్రేష్ఠతరము. తగినవానినిగాఁ జూచి విత్తము గైకొనకయే పరిణయంబుసేయుట యత్యు

త్తమము. ముమ్మాటికి సత్యనారాయణ కిచ్చుట నాకు సమ్మతముగాదు. ఇంతకఠినముగాఁ జెప్పితినని నాపైఁ గినుక వహింపక యీ ప్రయత్నము మానుఁడు" అని వినయపూర్వకముగాఁ బ్రార్థించెను.

విశ్వ — "నీ పాండిత్యప్రకర్షణ మంతయుఁ గంఠశోష యనక వెల్లడించితివి. వృద్ధుఁడనగు నాకు నీతులు గఱపుచుంటివా? "గ్రుడ్డువచ్చి పిల్లను వెక్కిరించె" నను లోకోక్తి నీయందు సార్థకమయ్యె. నీవనుడివిన వాక్యము లన్నియు నిస్సారములు. నిన్నింతవఱకు వాగనిచ్చుట నాదియే పొఱపాటు. నేనుచేయు చెయ్వులన్నియు శాస్త్రసమ్మతములగును. నీవంటి యవివేకు లందలి మర్మమును గ్రహింపఁజాలరు. గురువునకుఁ బంగ నామములిడు దుష్టశిష్యునిభంగి జనకుఁడనగు నన్నుఁ దిరస్కరించుచున్నావు. ఇంతదనుక శాంతముతో సహించి యూరకుంటిని. ఈకార్యమునీకు సమ్మతము కానియెడల నాయింటినుండి వెడలిపొమ్ము. నీకోరిక ననుసరించి నే నెన్నఁడును బోవువాఁడనుగాను. ఇఁక నింమనుగూరిచి యిటుల మాటలాడిన నీవనేక యిక్కట్టులఁ బొందఁగలవు. "రాజుతలఁచిన దెబ్బలకుఁగొదువలే"దను నటుల నేను తలఁచినంతమాత్రమున నెట్టి కార్యమైన నవలీలగ నెఱవేరునని తలంచుము. నేను నిన్నింతవఱకు గనికరించి చూచుచుంటిని. అంతకంతకు మితిమీఱి పలుకుచుంటివి. ఈవివాహమును నేను దప్పక చేసియే

తీరుదును." అని రోషకషాయితనేత్రుఁడై కన్నుల విస్ఫులింగములురాల భయంకరాకారుఁడై సజ్జను లుచ్చరింపఁ దగని నిందావాక్యపరంపరల నానందరావుపైఁ బఱపెను.

ఆనందరావు తండ్రియొక్కచర్యలను సమగ్రముగా నెఱుఁగును. తండ్రికివ్యతిరేకముగామాటలాడినఁ దనకు బాధాకరమని యతనికిఁ దెలియును. ఆతఁడు సత్యసంధుఁడగుటచేఁ దనకుఁ దోఁచినయభిప్రాయమును దాఁచక వెల్లడి చేసెను. "పరోపకారార్థమిదంశరీర"మ్మను నార్యోక్తి ననుసరించిసోదరియగు సుగుణమణి కష్టపరంపరలయందు జిక్కుకొనుచుండఁ దనకష్టములు లెక్కసేయకయు శక్తివంచనలేకయు ననేకవిధముల సదుపదేశంబులను దండ్రికి బోధించెను. ఇంతకంటె నానందరా వేమిచేయఁగలఁడు? ఈ నీతులు శాస్త్రిగారికి విషతుల్యములయ్యెను. ఆరోగ్యవంతునికి రక్షణముఁ జేయు నోగిరము జ్వరపీడితునకు గరళసదృశముగానుండునటుల ధనగర్వమదోన్మత్తుఁడగు నాతనికి సత్యమట్టిదియే యగును. విశ్వనాథశాస్త్రి సరళస్వభావముగలవాఁడు కాఁడు. ఇతని యభిప్రాయము గృహమునందు గంజిత్రాగినను బాహ్యాడంబరముఁ గలిగి యుండుటయే తనకుగౌరవమనియు, నెచ్చెలులయిష్టానుసారము విత్తమునువ్యయమొనర్చుటయే ధర్మమనియు, జారత్వమొనర్చుటయే సుఖమనియు నమ్ముచుండును. ఇతఁడు తాను దలంచినది దుర్మార్గమైనను బుత్ర మిత్ర కళత్రాది బంధువర్గము

కూడదని బ్రతిమాలినంగూడఁ దనపట్టు వదలుస్వభావము గలవాఁడుకాఁడు. ఆనందరావుతో విచ్చేసిన శ్రోత్రియుఁడు శాస్త్రిగారికి విరుద్ధముగా మాటలాడినఁ దనకెట్టికీడు మూఁడునోయెఱింగినవాఁడగుటచేఁ దనకర్తవ్యమగు సత్యమునుఁ దెలుపఁజాలక బెల్లముకొట్టినఱాయివలె మౌనమును వహించియుండెను. ఆనందరావు తండ్రితో సత్యమగు నా వృత్తాంతమును వెలిఁబుచ్చునపుడు శాస్త్రిగారి కాగ్రహమువచ్చుట గ్రహించి యాతని మెప్పును బొందవలయునని మదిందలఁచి యానందరావుతో "సద్గుణవంతుఁడైన తనయుఁడు పితృవాక్యమును దిరస్కరింపఁ జాలఁడు. నీవు నీతండ్రి నింత చులకనగాఁ జూచుటతగదు." అని యిటులెన్నియో ముఖప్రీతిగఁబలుకుటచే శాస్త్రిగారిమన్ననల కా శ్రోత్రియుండు పాత్రుండై సెలవుగైకొని గృహాభిముఖుఁడై చనెను. ధైర్యమును, న్యాయమును, సత్యమును లేనివారలు వారివారిమెప్పులను బడయుటకై యధర్మమును బోధించియు, వారియిచ్చవచ్చినటుల మెలంగియు దుష్టుల కాప్తులగుచుండు వారలను మనమెందఱినో చూచుచున్నారము. అట్టివారలు నిజముగా కీలుబొమ్మలవంటివారని నుడువుట కెట్టిసందియమైనఁగలదని చదువరులకుఁ దోఁచుచుండెనా?

మూఁడవ ప్రకరణము.

ఈతనికిఁ దనయనొసంగు మూర్ఖుఁడెవ్వఁడు?

ఏమహానదీతోయంబులచే మున్ను మెట్టపైరులు సయితము ఫలింపక యూసరంబులుగానుండిన ప్రదేశములనేకము లిప్పుడు కేదారంబుల కనువయియున్నవో, ఏస్రవన్తీజలంబులచే వర్షధారలనే యాశించియుండిన కుగ్రామతటాకంబులు సయితమిప్పుడు జలప్రపూర్ణంబులై విరాజిల్లుచున్నవో, ఏ ద్వీపవతీయనుగ్రహంబున ధాన్యరాసు లపారములుగా మన గృహంబులయం దుండుటచే విచారములను బాసి హాయిగా బొమ్ములపైఁ జేతులువైచుకొని నిద్రించుచున్నారమో, ఏ పవిత్రనదీసలిలంబుల స్నానమాచరించిన మాత్రమున సకల కిల్బిషహారమగునని తలంచుచున్నారమో, యట్టికృష్ణానది విజయవాడ నానుకొని ప్రవహించుచు యానగరరాజమునకు నధికసౌఖ్యదాయకమై యుండుటయే కాక సౌందర్యము నందును వన్నె దెచ్చుచుండెను. ఆనదీతీరము పచ్చని పచ్చిక పైరులచే విరాజిల్లుచు నట్టిరంగుగల తివాచీ లాప్రదేశముపైఁ బఱచిరా యనునటులఁ జూపఱులకుఁ దోఁపింపఁ జేయుచుండెను. ఆ నగరవాసులకు సౌఖ్యముగా నుండుటకుఁదగిన సువాసనకాల

వాలములగు మల్లెలు, గులాబీలు, సంపెఁగలు, మొదలుగాఁ గలనానావిధ పుష్పజాతు లాప్రాంతముల విరివిగాఁగలవు. సాయంసమయమున వాయుసేవనముఁ జేయు కోరికఁగలవారల కిట్టిస్థలములేకదా సౌఖ్యదాయకములు. అయ్యది ప్రాతఃకాల మగుటచేఁ బిల్లవాయువులు నిద్రాసక్తులైయున్న. వారలను మేలుకొలుపుటకా యనునటుల జల్లగా వారల శరీరమును స్పృశించుచుండెను. ప్రాతఃకాలమునందుగూడ వాయుసేవాభిలాషులకిట్టి తావు లెంతయో సంతోషదాయకములు. ఇట్టితఱి నాపవిత్రనదీజలంబుల స్నానమాడి సర్వదా మనకు రక్షకుఁడగు భగవంతుని నొక్కమాఱు ధ్యానంబు సలిపిపిల్లవాయువులచే నానందముఁ జెందువారు ధన్యతములు. వారిహపరలోకములందున్ను సౌఖ్యము బడయఁగలరు. ఈ యిచ్ఛఁగలవారు కొందఱా నదీతీరంబుల స్నాతులై యీశ్వరధ్యానపరులై యుండిరి. విహంగములు తమ సహజకంఠస్వరములతోఁ గూయుచు స్వేచ్ఛగా నభోమధ్యమునఁ బరిభ్రమించుచుండెను. చల్లనితెమ్మెరలు ఫలపత్రపుష్ప లతాదులను జలింపఁ జేయుచు వీచుచుండెను. తూర్పు తెలతెల వారుచుండెను.

ఇంకను మైమఱచి నిద్రించుచున్న సోమరులను గూర్చి "లెండు, లెండు, మీమీ పనులు నిర్వర్తించుకొనుఁడు. ఇంకను మైమఱచి నిద్రించెదరేల" యని హెచ్చరించుటకుఁ గాఁ

బోలు వాయసములు వారి యావరణములయందే సంచరించుచు, కా, కా, కా, యని యఱచుచుండెను. గుణవంతులా శబ్దమునందలి భావమును గ్రహించి శయనతలమునుండి లేచి కార్యాయత్తులగుచుండిరి. అరుణరాగ పటలము ప్రాగ్దిశను గన్పడ సాగెను. అంతటఁ బ్రభాకరుఁ డుదయించెను.

ఈ తరుణమున సత్యనారాయణగారి గృహాంగణ ప్రదేశమునందుఁగల శకటములయందు సామానులు సర్దువారును, ఇటునటు సందడిగాఁ దిరుగువారును, త్వరగా బయలుదేరుఁడని తొందరచేయువారునుఁ గలరు. సత్యనారాయణగారి భవనము బందరు కాలువ సమీపమునందే యుండెను. వారి గృహము ముంగిటఁ దాటి యాకులతోఁ గప్పఁబడిన పందిరి వేయబడియుండెను. దానికి మామిడి యాకుల తోరణములు కట్టఁబడియెను. ద్వారముల నటులనే యలంకరించిరి. మండిగములకుఁ బసుపుఁ బూసి కుంకుమచుక్కలు దీర్చి యుంచిరి. కుడ్యములు సుధాధవళములైయుండెను. ఇవియన్నియుఁ జూడనచ్చట నేదియో శుభకార్యమగునటులఁ దోఁచుచుండెను. సత్యనారాయణగారి భవనమంత పెద్దదిగా నుండినదికాదు. అయ్యది పెంకుటిల్లు. కొద్దిదయ్యును సౌందర్యము గలదనియే చెప్పవచ్చును. ఆయ్యది శుభసమయమగుటచే బంధువులు వచ్చియుండిరి. మంగళవాద్యములు ప్రయోగింపఁబడుచుండెను. బం

ధువులు శకటారోహకులై యుండిరి. వరుఁడు ముత్తైదువులు వెంటరాఁ బల్లకి నధిరోహించెను. అందఱును బయనమైరి. వీరు పయనమగునప్పుడు వీక్షించుటకై కొందఱు మనుజు లా స్థలమునకు వచ్చియుండిరి. వారి సంభాషణ మీ క్రిందితీరున నుండెను.

వారిలో నొకఁ ‘డీ వివాహముఁ జేసికొనుట కంటెఁ గృష్ణానదియందుఁ బడి చచ్చుట మే’లనియు, వేఱొకఁ ‘డీ భార్యను మాత్రమితఁడు బ్రదుక నిచ్చునా?’ యనియు, మఱియొకఁ ‘డీతనికిఁ దనయ నొసంగు మూఢుఁడె’వఁడనియు నెవరికిఁ దోఁచినట్టుల వారు పలు తెఱంగుల నుచ్చరించుచుండిరి. స్త్రీలును నట్టి మాటలనే పలుకుచుండిరి. శుభసమయమున నటులంద అవాచ్యముల నుచ్చరించుటకుఁగల కారణమేమై యుండును? “కుండమూయ మూకుడుగలదు గాని లోకమునుమూయ మూకుడుగలదా?”

నాలుగవ ప్రకరణము

రుక్మిణి పూర్వమువలెలేదు.

జయపట్టణమందు వేంకటరావుగారు మిగుల ధన సంపన్నులయి యుండిరి. వారు ప్లీడరు పనిని సమర్థతతో

నెఱవేర్చుచుందురని సామాన్యజనులు తలఁచుటచే వారలాయనను గౌరవముతోఁ జూచుచుందురు. అక్కడ నుండు నితర వకీళ్ళకంటె నీయనకుఁ గేసునిచ్చినచోఁ దప్పక జయముఁ గాంచఁగలమని యచటి వారి నమ్మకము. ఇతర వకీళ్ళకంటె ఫీజు నధికముగాఁ బుచ్చుకొనుచుండును. ఈయన గ్రామమున కనతిదూరమునఁ జక్కని మేడ నొకదానినిఁ గట్టించెను. ఆసౌధము రెండంతస్థులు గలిగి చూచువారికాశ్చర్యమును గలిగించుచుండెను. ఏ కాలమునందుఁ గాంచినను గక్షిదారులు విసుగువిరామము లేకుండ నాయన గేహమునొద్ద గాచికొనియుందురు. ఈతనికన్న నాపట్టణమునందు నిజముగా విజ్ఞానముగలవారును, ననుభవముగలవారు నున్నను నదృష్టము లేమిచే వారలకాతనికి వచ్చిన పేరుగాని ద్రవ్యార్జనగాని కలుగుట లేదు. తన చెంతకుఁ గక్షిదారు లధికముగా వచ్చుచుండుటచే నిర్ణయింపఁబడిన ఫీజుకంటె నధికముగ స్వీకరించుచుండినను నాతనియొద్దకే వచ్చుచుండిరి. డాంబికమును బట్టి వచ్చువారలేకాని యనుభవముఁగల వకీళ్ళ చెంతకుఁ బోవువారంతగాఁ గానఁబడరు. పదిరూప్యములకొఱకై యిఱువది రూప్యములు వ్యయమొనర్చుచుఁ గక్షయె ప్రధానముగా నెంచు నీ కాలమున వారల కేసుకొదువయుండును? కక్షిదారులచే వకీళ్ళు బాగుపడుచుండుటను మనము చూచుచునే యున్నాము. ఐకమత్యము

మన దేశమున లేనంతవఱకుఁ బ్లీడర్లకుఁ గాని న్యాయస్థానములకుఁగాని ధనరాసు లపారములుగా వచ్చుచుండును.

ఐకమత్యము లేకపోవుటచే స్వదేశమునందు వస్తునిర్మాణము చేసి జీవనము చేయఁజాలకయుండుట, మనము నిద్ర లేచినది మొదలు శయనించువఱకుఁ గావలసిన యన్ని వస్తువులు మనకన్యదేశములనుండి వచ్చుచుండుటచే ధనరాసులనితర దేశములకంపుట, నిష్కారణకలహములచే న్యాయస్థానములపాలై పూర్వార్జితమగు నాస్తిని సహితము విక్రయించుట, యిందువలన దరిద్రదేవత మన దేశమునఁ దాండవమాడుట మొదలుగాఁగల నష్టములనేకములు. వేయేల! మన క్లేశమును గలుగనీయక సర్వసుఖములను బడయఁజేయఁజాలిన లక్ష్మిని నన్యదేశములకంపుటయు, సస్యరాజములు లేక యేదియో వస్తునిర్మాణముచే నెటులనో పొట్టఁబోసికొనుచుఁ గష్టపరంపరలఁ మునిఁగి తేలుచున్న పరదేశజుల దరిద్రదేవతను మన దేశమున నిలుపుకొనుటయుఁ దటస్థించుచున్నది. ఇంతకంటె మఱియే నష్టము కావలెను? ఈరహస్యమును మనము గ్రహింపక యుండుటచేఁ గొందఱిని ధనసంపన్నులను జేయుచున్నాము. ఇందుచే వేంకటరావుగారు నుత్తమదశ ననుభవించుచున్నారు. ఒకనాఁడు వేంకటరావుగారును నాయన సతీమణియు గదిలోని వాతాయనముల చెంతఁ బ్రత్యేకాసనములపై నాసీనులయి

యుండి యేదియో సంభాషించుచుండిరి. అద్దాని మర్మమును గొంతవఱకు నాలకింతముగాక.

వేంకటరావు—మనోహరిణీ! నిన్న నొక శుభలేఖ నాపేర మామగారు వ్రాయించిపంపిరి. అందు "జానురివతారీఖున నీసోదరియగు సుగుణమణిని సత్యనారాయణయను వానికిచ్చి పరిణయముగావించుటకు నిశ్చయింపఁబడినదనియు మనమే కాక బంధుమిత్రాదులును రావలసినదనియు వ్రాయఁబడినది."

"నాథా! ఇఁక నాలుగుదివసంబులకేకదా వివాహము! మనము బయలుదేరు ప్రయత్నములు గావింపక యూరకుంటి రేమి?" యనితొందరఁబెట్టుచుండెను.

వేంకటరావు— నేనీవివాహమునకు వెళ్ళఁదలఁచి యుండలేదు. నిన్నుఁ బంపుటకుఁగూడ నే నంగీకరింపఁజాలను.

"ప్రియా! మీకంతనాపై నాగ్రహముఁ బూనుటకుఁ గారణమేమి? నావలన నేదియైన లోపమువచ్చినచో నది పొరపాటున జరిగియుండునుగాని నాబుద్ధిననుసరించి చేసినదిగాదు. నాతప్పుమన్నించి మనముతప్పకబయలుదేరుట కనుమతినొసంగుఁడని విన్నవించుచున్నాను."

వేంకట—నీపైనాకెట్టి క్రోధకారణమును లేదు. నీ తండ్రి మునుపటివలె లేఁడు. ఇదివఱకున్న గౌరవములేక యిప్పు డమర్యాదను బొందుచున్నాఁడు. మీగ్రామమం

దాయన నిప్పుడొక్కరైనను మంచివాఁడని యనుటలేదు. ఆయన రహస్యములన్నియు నిప్పుడిప్పుడు ప్రపంచమునకు వెల్లడియైనవి. అవియెవ్వియనఁగా నాయనకున్న యాస్తికంటె రెండంతలు ఋణముఁజేయుటయు, బాకీదారులాతని నిత్యము బాధించుటయు, వెనుకటివలె నిప్పు డప్పిచ్చువారు లేనందున భుక్తికైనను జరుగకపోవుటయు, ఋణములకుగాను జాలభాగమాస్తినమ్మకముఁ జేయుటయు ననేకములుగలవు. మానహీనునియింటికి నావంటిగౌరవనీయులు వెడలుట కెవరొప్పుకొందురు? నేను వెడలుటకుఁగాని నిన్నుఁబంపుటకుఁ గాని నేనుసమ్మతుఁడఁగాను. నాకుఁదగినవారల గృహములకు బోయెదనే కాని గౌరవహీనుని గృహమునకు వెళ్లుటకుఁ గాని వారలతో మాటలాడుటకుఁగాని నేనుసమ్మతించువాఁడనుగాను.

గృహిణి—మీరునుడివినవన్నియు నితరులచే వినిన వచనములుగాని ప్రత్యక్షముగా మీరైనను నేనైననుజూడ లేదుగదా! ఇతరులమాటలు నమ్ముటకంతగా నవకాశముండదు. ఎట్టులైనను నాకుజనకుఁడుగదా! నన్నుగుఱించియైనను మీరవి లెక్కసేయక నాకోరిక నెఱవేర్పుఁడు.

వేంకట—నీమాట లసందర్భములు. నీతండ్రిని నా మామగారని చెప్పుకొనుటకు సిగ్గగుచున్నది. తండ్రియనినుడువుటకు నీకేల లజ్జకలుగలేదు. మనమువెళ్లినచో నాయన

యల్లుఁడనని నన్నుఁ గూర్చి వాక్రుచ్చుపారలఁ జూచి సహింపగలనా? ఇంతియేగాక యీవివాహమంతగొప్పదిగా జరుగక పేదవానియింటి పెండిలివలెనుండును. వరుఁడిదివఱకు రెండు వివాహములు జరిగి నష్టమయినందున నిపుడు మూఁడవవివాహమును జేసికొనుచున్నాఁడు. ప్రాయమేఁబది వత్సరములకుఁ బైనయుండును. ఇతనికి నీచెలియలి నిచ్చుట శ్రేయస్కరము కాదు. వరునిరూపగుణ సంపదలన్నియు నాకుఁ దెలియును. ఇట్టివివాహమునకు మనము సుముఖముననున్నచోఁ గిల్బిషము చుట్టుకొనుట తథ్యము. నేను బయనము కాఁ దలఁచియుండ లేదు. నీవును మఱల నడుగక యీప్రయత్నము నింతటితో మానుము. ఇఁక నా సంగతి నెత్తకుము

రుక్మిణి పూర్వమువలె లేదు. నవయౌవనవిలసితయై సర్వాంగములును బరిపూర్ణతను జెందియుండ మనోహారిణియై భర్తతో సకలసుఖముల ననుభవించుచుండెను. ఈమెకిపుడుగ్రహణశక్తియు వృద్ధిచెందెను. కాఁబట్టి రుక్మిణి నాథుండు నుడివిన వాక్యములను జక్కఁగా నాలోచించి పూర్ణముగా గ్రహించి, గౌరవము నశించుచుండునట్టితఁడు దండ్రియైనను సోదరుఁడైనను నితరబంధువులైనను వారితో సంబంధము కూడదనియుఁ, ఒదకు వారినామమును తలఁచుటకూడ పాపహేతువనియుఁ, భావించుకొని

యెమ. చూచితిరా! ధనగౌరవములు గలిగియున్నప్పుడు పిలుచుటయే తడవుగా బందుగులు, స్నేహితులు వారలగృహంబులకు వచ్చుచుందురు. విశ్వనాథశాస్త్రియందు, దనయయు నల్లుఁడు నెట్టియభిప్రాయమును గలిగియుండిరో యోజింపుఁడు. యథార్థముగా నభిమానరహితునియింటి ఛాయ నడుగుఁబెట్టుటకు సత్పథగామినియగు కొమరిత కూడ సహింపఁజాలదు. ఇవియన్నియుఁ దెలియకపూర్వము రుక్మిణి వెళ్ళఁదలఁచియుండెను. భర్తవలన వివరముగా వినిన పిమ్మటఁ నామెయు వెళ్ళుట యమర్యాదయని గ్రహించియుండెను.

“మీరు వచించినటులఁ జేయుటకు నేను సంతసముతో నొప్పుకొంటి” నని రుక్మిణి నాథునితోఁ జెప్పెను. ఒకటవప్రకరణమునందు మనము వర్ణించిన వధూవరులే యీదంపతులని చదువరులూహించియే యుందురు. గడియారము టంగుటంగుమని పదిగంటలు గొట్టెను. వెంటనే వారటనుండి వెడలిరి.

అయిదవప్రకరణము.

అననుకూలదాంపత్యము.

విశ్వనాథశాస్త్రి యింటియందు సుగుణమణివివాహము జరుగుచుండెను. వివాహవేదికయందుఁ గల వధూవరులకు

మిగుల వ్యత్యాసము కలదని చూచువారలకు దోఁచుచుండెను. సుగుణమణి శరీరవర్ణము సువర్ణచ్ఛాయను దిరస్కరించుచుండెను. నేత్రము లాకర్ణాంతములు. మొగము పూర్ణసుధాకరునిఁ బోలియుండెను. సకలావయవములును మనోహరములుగానుండెను. రుక్మిణికంటె నీమెయేమిగుల చక్కనిది. సుందరీమణులలోకెల్ల నీమేయేయధికసౌందర్యవతి. ఆమె కోమలగాత్రము స్పర్శమాత్రంబుననే కందునటులఁ దోఁచుచుండెను. ఇంతయేల! ఆమెసౌందర్యము వర్ణనాతీతము. పేరునకుఁదగినట్టిసుగుణము, సుగుణమునకు వన్నెఁదెచ్చువిద్యయు, విద్యకుఁదీసిపోని వినయమునుండుటచే నామెకెట్టిలోపమును లేకయుండెను. ఆమె వయస్సు కొద్దియైనను వయస్సునకు మించిన వినయవిధేయత లుండుటచే నామెసౌందర్యము నకు మఱింతప్రకాశత్వముఁగలిగి యుండెను. ఆమెరూపమునకుఁదోడు సద్గుణగణములమరియుండుటచే బంగారమునకుఁబరిమళమబ్బినట్లయ్యెను. ఆమెనుగాంచు వారలు స్వర్గలోకనివాసినియగు సురకాంతయైయుండునని తలఁచుట సహజము. పెండ్లికూఁతు రూపగుణసంపదలాతీరుననుండెను

యమకింకరులు భయంకరాకారులని వచించుట సత్యమేయైనచో నీవరునియాకారమున వారలనుబోల్ప వచ్చును. శరీరచ్ఛాయ కాటుకరంగున కెనయైయుండెను. నేత్ర

ములు సూక్ష్మములయి యెఱ్ఱగా నెత్తురు ముద్దలవలె నుండెను. అతనిఁ జూచువారలకు నొకవిధమయిన భయమును, నసహ్యమును గలుగుచుండెను. కురూపియు, దుర్గుణగణముల కాశ్రయుఁడునగు వరుని గుణసంపద నీతీరుననుండెను. ఇట్టి భయంకరాకారుఁడగు వానికిని సౌందర్యరాశియగు సుగుణమణికిని వివాహమగుచుండెను. చిఱుతప్రాయమగుట వివాహానంతరము కలుఁగబోవు కష్టసుఖము లామెకంతగా నేమి తెలియును! అస్వతంత్రురాలగు నామె తెలిసిమాత్రమేమి చేయఁగలదు? రుక్మిణీవివాహమునందువలె బంధువులు వచ్చియుండలేదు. బ్రాహ్మణులు సంభావనకైనను వచ్చినట్లు గనుపించుటలేదు. ఆ గ్రామవాసులగు కొందఱు గృహస్థులను బిలువఁగా వారును భోజనములకు వచ్చుటలేదు. ఇప్పుడాడాంబికమంతయు నశించినది. వ్యయములకుఁగాను నూత్నజామాత యొద్ద వేయిరూప్యములు గైకొని యాపైకముతో నెటులనో వివాహమును ముగించెను. ఐదురోజులు గడచినవి. వరునితో వచ్చిన బంధుగులు మొదలగువారందఱును బయనమైరి. అధర్మముగా విశ్వనాధశాస్త్రిగారు వేయిరూప్యములు గైకొని, వృద్ధుఁడగు నాతనికిఁ గుమార్తె నిచ్చుట తగదనియు, నాయనచేయు పాపములకంతము లేదనియు, నెన్నటికైన దుష్టశిక్షకుఁడగు భగవంతుఁడు తగిన ప్రాయశ్చిత్తమాయనకుఁ జేయక మానఁడనియు, జనులు దూషింపసాగిరి.

తన పెద్దకుమార్తెయు నల్లుఁడును రానందుల కాయనకువిచారము కలుగలేదు. శాస్త్రిభార్యయగు సత్యవతి మాత్రము విచారమునొందుచుండెను. బిడ్డనువృద్ధునికిచ్చి యిట్లువివాహము చేయుటయామెకు నిష్టము లేమిచే వివాహమునకుఁ బూర్వమనేకపర్యాయములు భర్తతోఁదనయొక్కయసమ్మతిని దెలిపిననతఁడువినకపోవుటచేనామెయాశాభంగము నొందవలసినదాయెను. ఈ పరిణామమును గూరిచి యానందరావు మఱియొకతూరి చెప్పినప్పుడు తండ్రి యమితాగ్రహమును బొంది కుమారునిఁ గొట్టి యింటినుండి వివాహమునకుఁ బూర్వమే వెడలఁ గొట్టెను. ఆనందరావును నాయింటికి రానీయరాదనియు, నిందులకు వ్యతిరేకముగా జరపిన నీకును శంతియే గతిపట్టుననియు, భార్యతోఁ గఠినముగాఁ జెప్పెను. తనయుఁడు లేచిపోవుటచే నామె సిత్యము దుఃఖించుచుండెను. ఇటులఁ గొంతకాలము గడచిన పిమ్మట సుగుణమణి నత్తవారింటికిఁ గాపురము జేయఁబంపిరి.

సుగుణమణి చెలికత్తెలామెను గూరిచి మిగుల గుణవతియనియుఁ, బెద్దలయం దతి భక్తితో మెలఁగుననియు, బేరునకుఁ దగినటుల నామె నిజముగా సుగుణమణియే యనియు, నిత్యమును జెప్పుకొనుచుందురు. సుగుణమణి యత్తవారింటికి వెళ్ళినప్పటినుండి యామెనువారుక్షణమైనను మఱచుటలేదు. సద్గుణములుండినచో నెదుట లేకపోయినను నిజమయినస్నే

హితులిట్లే వారిని గూరిచి ధ్యానముఁ జేయుచుందురు. ప్రేమింపఁబడిన వార లెంతదూరమునందుండినను ప్రాణ స్నేహితుల మానసములు సమీపమునందే యుండును. వారలప్రాణములొక్కటియేయైనందున వార లామెనుబలువిధములఁదలఁచుచుండిరి. కుటిలులైనచోఁదమస్నేహితులు సమీపమునందున్నప్పుడు భూషించుటయు వారుదగ్గఱలేనప్పుడు దూషించుటయు లేకమఱచుటయుఁ దటస్థించును. విశ్వనాథశాస్త్రి స్నేహితుల మాటల ననుసరించి జరుపజాలనివాఁడగుటచే నాతని నిదివఱకు భూషించినవారలే యిప్పుడు దూషించుచుండిరి. ఇట్టివారలస్నేహముచే నుపయోగము లేకపోవుటయేగాక నొకప్పుడు వారలవలన బ్రాణాపాయమును దటస్థింపవచ్చును. మనము సద్గుణములుగల ప్రాణస్నేహితులను మాత్రమునమ్ముట యుత్యుత్తమము.

ఆఱవప్రకరణము.

వేలము.

హేమపురమునందలి వీథులలో జనులు గుంపులు గుంపులుగాఁగూడియుండిరి. అందునాతినికటులనే కావలయుననియు, నింకనెన్నికష్టములు సంప్రాప్తించిన నాతనిహాథ్యము

తిరుగఁ జాలదనియుఁ దాను జేసికొనిన కర్మకు ఫల మనుభవిం పక తప్పదనియు నుడువు చుండిరి. ఇటుల జనదూషణకుఁ పాల్పడిన జనుఁడెవ్వఁడో? ఎవరినిఁజూచినను బాప మిట్టి కష్టము సంప్రాప్తమయ్యెనేయని జాలిపడువారొకరును గను పింపరు. దుష్టునికిఁ గష్టము కలిగిన నింకను గలుగవలసినదే యనియు, సజ్జనునికిఁగష్టము కలిగిన భగవంతుని దూషించు టయు సామాన్యులకు సహజము. కాని వారివారి కర్మల నను సరించి కష్టసుఖములు వారల కాయాకాలములందు సంప్రా ప్తమగుచుండును. భగవంతుఁడు పక్షపాతియనుట యజ్ఞాన లక్షణము. ఆజనసమూహమునందు విశ్వనాథశాస్త్రికలఁ డు. ఆతని చారిత్రమే యీ కలకలమునకుఁ గారణమయ్యెను. ఇంతకుఁ బూర్వమే బాకీదారులు కంప్లైంటులు చేసి భూములను వేలము వేయించి స్వాధీనము చేసికొని యుం డిరి. ఇప్పుడు తిరిగి యదేప్రకారము బాకీదారులు భూముల ను వేలము వేయించుచుండిరి. వేలము వేయుటకై కోర్టమీనా వచ్చి పాటదారులకు భూములను ఖాయపఱచుచుండెను. శాస్త్రిగారి గృహము, పొలము, చరాస్తి యివియన్నియు వే లము వేయఁబడెను. ఇంకను ఋణములు తీరకుండుటచే నా ఋణదాత లుచ్చరింపరాని భాషణము లాడుచుండిరి. పాప ము శాస్త్రితలఁచినట్లెంతయో కాల మాతని రహస్యములు దాఁగలేదు. అందుచేతనే బెట్టుచేయుటయుఁ దటస్థించెను. ఇం

తకుఁ బూర్వము తన సంగతి జనులకుఁ గొంతవఱకైనను దె లిసియుండునని తలఁపలేదు. నేఁడు బాకీదారులు బజారునందు నందఱసమక్షమున నవమాన పఱచుచుండిరి. శాస్త్రిగారి యాస్తియంతయు వేలము వేయఁగా మిగిలినదేమియు లేదు. సర్వము బాకీదారులు కట్టుకొనిన నింకను గొంత బాకీయుం డుటచే నిర్దయులగు నాబాకీదారులు తమధనమువచ్చుమార్గ ముఁ గానమి నిష్టము వచ్చినట్లు చేయరాని పనులాతనినిఁ జేసి యాపత్రములను జింపి శాస్త్రి మొగముపైఁ బాఱవైచిరి. పూ వులమ్మిన యూరిలోఁ గట్టెలమ్మవలసివచ్చెను. శాస్త్రిగారు నలుగురి యెదుట ముఖమును జూపుటకు వెఱచుచుండిరి. తన భర్త యిట్టి యవమానమును బొందినందులకును, గుమారుఁ డైన యానందరావుజాడ కొంచెమైనను దెలియనందులకును, నలుగురిలో నపకీర్తి పాలైతిమిగదాయని సత్యవతి చిం తించుచుండెను. దుర్మార్గులు తాముచేయు పాపములకుఁ దగిన ఫలమును వా రనుభవించుటయేకాక యినుమునుగూర్చియగ్గి కి సమ్మెటపెట్టన్నట్లు తమతోడివారలకు సయిత మిడుములఁ గూర్చుచుందురు. అతనిసంసారపుగుట్టు బయటఁబడె, నిఁక నేమిచేయఁగలఁడు ?

ఏడవ ప్రకరణము.

మనోవ్యాధికి మందుకలదా?.

సత్యనారాయణ గృహమునుండి జనులు తండోపతండములుగా వచ్చుచుఁ బోవుచుండిరి. పోవువార "లాయువతీమణిగొంతు నన్యాయముగాఁ గోసెనే"యని నుడువుచుఁదమకుఁగలవిచారమును సూచించుచునుండిరి. వైద్యులువచ్చుచుండిరి. వారు "మనప్రయత్నమువలన సాధ్యమగునదికాదు. దైవానుగ్రహమెటులున్నదో చెప్పఁజాలము. మనము చేతనైనంతవఱకుఁ జేయవలసినప్రయత్నములన్నియుఁ జేసితిమి. అవియన్నియు బూడిదంబోయు నాజ్యమువలె నిరర్థకములైన"వని నిరాశతోఁజెప్పుచుండిరి. రోగి నూతనవరుఁడగు మన సత్యనారాయణయే! అతఁడు మాసమునుండి నంజువ్యాధిచేఁ బీడితుఁడగుచుండెను. వృద్ధులకేదియో వంకకైవ్యాధులు సంభవించి యవివారలమరణకారణములుగానుండును. వృద్ధులకు వ్యాధులుసంభవించినచో నివారణమగుటకష్టము. సహజమగు నెత్తురుక్షీణించి దుర్బలశరీరులైయుండు వృద్ధులకు మందులేమిపనిచేయును? వైద్యులుతమశక్తికొలఁది ప్రయత్నములను జేసిరిగాని ఫలముకలుగలేదు. ఆయుర్దాయములేని వారలను బిషగ్వరులుమాత్రము బ్రతికింపఁగలరా? వారుసాధ్యమైనంతవఱకుఁజూచి తుదకు జీవించుట కష్టమనిచెప్పివెళ్లిరి. సత్యనారాయణుకు దక్షిణపార్శ్వమున మంచమునకు సమీపముగ

నాయన సహధర్మిణియగు సుగుణమణి కూరుచుండి దుఃఖించుచుండెను. ఆమెయొక్క దుఃఖసాగరమునకుఁ దరిగాన్పించుటలేదు. అట్టిసాగరమున నామె మునుఁగుచుఁ దేలుచుండెను. అందుండి తప్పించుకొనుటకుఁ దగిన యాపధములనెడినావలామెకు గోచరింపకుండుటచే దీరముఁజేరుదుమనియెడి యాశయామెకుఁగలుగ లేదు. ఆమెప్రాణము నందు విడువ సంసిద్ధమైయుండెను. నేఁటితోఁబతియిహలోకమును వీడునని యామెకు స్పష్టముగాఁ దోఁచుచుండెను.

ఆగృహమునందొక మనుజుఁడుప్రవేశించి సత్యనారాయణసోదరితో "మీరుచెప్పినటుల నేనారాత్రియే బయలుదేరి వెళ్లితిని. హేమపురమునందు విశ్వనాథశాస్త్రిగారు గాని వారిభార్యాపుత్త్రాదులుగాని యెవరు నాగ్రామమున లేరు. ఇదివఱకు వారున్న యింటియందిపుడొక శూద్రుఁడు కాపురముఁజేయుచున్నాఁడు. వారెక్కడికేగిరని విచారింపఁగా నేతావునకువెళ్ళినది తెలియదని యాగ్రామవాస్తవ్యులు నుడివిరి," అనివచించి యాతఁడువెడలెను!

సుగుమణి యెదుటనే యామనుజుఁడు చెప్పుచుండిన నామెకేమాటలు వినఁబడలేదు. ఆమెకీ ప్రపంచమంతయు దుఃఖమయముగానుండెను. సోదరి సత్యనారాయణ చెంతకరిగి దుఃఖించుచుండెను. తమ్మునివంకనిదానించిచూచి ప్రాణములుపోయినవని చెప్పుచు బోరున నేడువఁదొడంగెను. ఈ

మాటలను సుగుణమణివిని యమితదుఃఖాక్రాంతయై విలపింపఁ దొడఁగెను. చెంతనున్నవార లోదార్చుచుండిన ననివార్యమగుటచే నేడ్పుటమానలేదు. దుఃఖించియేమిచేయఁగలదు. ప్రాణములువిడిచినపతితిరిగి రాఁగలుగునా? ఆ యిల్లంతయు వార్తధ్వనులతో నిండి సంసారము దుఃఖసాగరమనియెడి భీతినిఁ గల్గించుచుండెను. ఇఁకఁజెప్పవలసినదేమికలదు. అనంతరము జరుగవలసినవన్నియు నెఱవేర్పఁబడెను. పతిమరణించెననుమాట వినినప్పటినుండియు సుగుణమణి మనోవేదనచే మంచమెక్కెను. ఆమె జేలుంబవళ్ళు విశ్రాంతినొందుటలేదు. రోగమునకు మందుకలదుగాని మనోవ్యాధికి మందుకలదా? దీనిని మాన్పుటకెవరికిని సాధ్యముకాదు. ఈరోగము మందులచేఁ గుదురునదికాదు. ఇయ్యది సంభవించినసాధారణముగాఁ బ్రాణమునుదీయక వదలునదికాదు. కానిహృద్రోగమునకుమందు తాఁదలఁచినకార్యము సఫలమగుటయే! ఇటులఁదటస్థించిననే యందుండి బ్రతుకుట సాధ్యమగును. సుగుణమణిపతి తిరిగి రాఁగలుగుటయులేదు. ఈమె విముక్తినొందుటయు లేనటుల కానఁబడుచున్నది. తగినపనులాచరించుచుండిరి. ఆమెదుఃఖసాగరమునఁ బూర్ణముగామునిఁగియుండెను.

కృష్ణానదికిఁగట్టఁబడిన యానకట్టకు సమీపమునఁగల సోపానములపై ముగ్గురు యువకులీక్రిందిరీతిని సంభాషించుచుండిరి.

ప్రథముఁడు—సత్యనారాయణ మరణించెననువార్తనీవు వినియుంటివా?

ద్వితీయుఁడు— అగ్రజా! అతఁడు ప్రపంచమునందుండినను మృతతుల్యుఁడే. భార్య కాపురమునకు వచ్చియొక సంవత్సరమైనను గాలేదు. అన్యాయముగా నామెగొంతుఁగోసెను. ఇంతవయస్సువచ్చినపిమ్మటఁ బెండ్లిఁజేసికొనుటకు మానవుఁడైనవాఁడు సమ్మతించునా? ఆతఁడు బ్రదికినప్పుడుమాత్ర మామెయేమిసుఖమనుభవించినది? సత్యనారాయణభార్యనుసరిగాఁజూడకయామెనుగొట్టుటయు నాతనిసోదరియామెపైనేరములమోపి మగనిచేఁ దిట్టించుటయు, నాఁడుబిడ్డతనముఁజూపి తాను బాధించుటయు మనము వినియుంటిమికదా! ఇంకనామె సుగుణవతియగుటచే నింతకాల మాయింటియందు నిలువఁ గలిగినది. ఇతరులైనచో నాకష్టములనుభవింపఁజాలక యేనూతియందోపడి చచ్చువారలే! గతించిన యిద్దరుభార్యలీకష్టముల భరింపఁ జాలకయేకదా యాత్మహత్యగావించుకొనిరి. ఇంతమందిని యమాలయమునకుఁ బంపినయాదుర్మార్గుఁ డాహతకుఁడు మరణించినను దుఃఖించువారుండరు.

ప్రథముఁడు—ఈతనిచర్యలు నేను బాగుగా నెఱుగుదును. సత్యనారాయణ, యాతనిసోదరి రాక్షసులవలె నిర్దయులై క్రూరకృత్యములు చేయుదురు. నిజముగా వారసురులనియే

చెప్పవచ్చును. ఒకపర్యాయము భార్యపై నాగ్రహమువచ్చి సత్యనారాయణయు, వానిసోదరియు నామెకువాతలుపెట్టిరనుట మనము మాసము క్రిందట వినియుంటిమికదా! ఆదుర్మార్గుఁడు నశించుటచే నామె బ్రతికిపోయినది. కాని లేనివో నామెకష్టముల కంతము లేకయుండును. ఆమెయెంతసుగుణవతియో కాని వాతలుపెట్టిన మఱునాఁడు మనయాఁడువారలామెనడిగినప్పుడు వారట్లొనర్పలేదనియుఁ జెప్పిన దఁట. ఆమె సుగుణమును, సౌందర్యమును, వివేకమునుగాంచినచోఁ బరులమగుమనకు నయిత మామెయందు మిగుల జాలిగలుఁగుచుండునుగదా! ఆమె సుగుణములను దలంచినచో నెట్టివారికి నాశ్చర్యము గలుగకుండును?

తృతీయుఁడు—మీరు చెప్పినవన్నియు నిశ్చయములు. పతివియోగమునకామె సంతోషించుటకు మాఱుగాఁజెప్పనలవిగాని మనోవేదనచే మంచముపట్టినదఁట. ఆకారణమున మరణమునకెదురుచూచు చున్నదనియు వింటిని.

ద్వితీయుఁడు—లోకమునందు శత్రువులను ద్వేషించువారుందురు గాని ప్రేమించువారుండుటయరిది. పలుకష్టములుపెట్టిన పతివియోగముచే మంచముపట్టినదనిన నామెపాతివ్రత్యప్రాశస్త్యము వేఱుగఁ జెప్పఁబనిలేదు. అట్టిసాధ్వికి వైధవ్యము సంభవించుటయేకాక మరణావస్థయందుండిన దనియుఁ దెలియుటచే మఱింతదుఃఖము వచ్చుచున్నది. ఆసుగుణ

మణి-సుగుణము లీనగరములో నెఱుంగని వారలు లేరు. మల్లెపువ్వును గుప్తముగానుంచినను దానిపరిమళము దాఁగునా? సరియగునీడుజోడుగల దంపతులు సౌఖ్యమందఁగలరుగాని ముసలివానికినియౌవనమునందున్న యామెకు ననుకూలదాంపత్యమెట్లుగలుగును? సర్వేంద్రియములు కృశించి కాటికిఁగాలుసాచుకొనియున్న యాతఁడేమియిహలోకసుఖములననుభవింపఁగలఁడని నాశతో వివాహమును జేసికొనియెను? అన్యాయముగా నాతనికిఁ గూఁతునిచ్చిన తండ్రియెట్టి శిలాసదృశహృదయుఁడో కాని తనయగొంతుగోసి పాపమునుమూటఁగట్టుకొనెను. అతనిపాపమెన్నిజన్మములకైనఁ దీరునా? పాపాత్ముల జోలికిఁబోవుటకు మృత్యువుకూడ వెఱచుచుండు ననిచెప్పుదురు.

ప్రథముఁడు— సత్యనారాయణగారి మామయు నత్తయు హేమపురమునందు లేరనియు నిదివఱకు వారున్నయింటియందొక శూద్రుఁడు కాపురముండెననియు సత్యనారాయణకుఁ బ్రాణముమీఁదికివచ్చినది రమ్మని కబురుదీసికొని హేమపురమునకుఁ బోయివచ్చినమనుజుఁడు నాతోఁ జెప్పెను. ఇంతేకాక వారలప్పులపాలగుట మొదలగునవి యిప్పుడిప్పుడే లోకమునకంతకును బాగుగాఁ దెలియుచున్నది. అట్టివారలిట్టిదశనొందక బాగుపడఁగలరా? అగ్నిని వస్త్రమునఁగప్పిపుచ్చిన నదిదాఁగక యావస్త్రమును దహించి బహిరంగమగు నటుల

పాపము ప్రపంచమునందు గుప్తముగాక పాపాత్ముని నాశ
మొనర్చి బహిరంగమగును. విశ్వనాథశాస్త్రి పయోముఖ విష
కుంభము వంటివాఁడని మనకందఱకు నిప్పుడిప్పుడు తెలియు
చున్నది. అట్టివానికిట్టి యవస్థలభించుటయే యుక్తము.

ప్రపంచమంతయు నీతీరున విశ్వనాథశాస్త్రిని, సత్య
నారాయణను, ఆతని సోదరిని నమితముగా దూషించు
చుండెను.

ఎనిమిదవప్రకరణము.

విషాదము.

చంద్రపురమునందుఁగల యొకపూరింటియందు దంప
తులు భిక్షుకవృత్తిచే జీవించుచుండిరి. ఆగ్రామమునందు
వారికి సరిపోవుగ్రాసము దొరకుచుండెను. ఈయనహరికథలు
గూడఁజెప్పఁగలఁడు. ఇటులవారు పొట్టఁబోసికొనుచుండిరి
ఆగ్రామాధికు లప్పుడప్పుడాతనిచే హరికథలు జెప్పించి
వారికి వారికిఁదోఁచిన దాయనకు సమర్పించుచుండిరి. ఆగ్రా
మవాస్తవ్యులు వారియందునొక విధమగునభిమానముఁగలిగి
యుండిరి. ఆయనభార్యయంత యారోగ్యవంతురాలుగానుం
డినటులఁ గాన్పించుటలేదు. ఎప్పుడేదియో దీర్ఘవిచారమున

మునింగియున్నట్లామె మోమునుగాంచిన వారికిఁదోఁచకమా
నదు. ఆమెకట్టిదుఃఖదాయక మగువిషయమేమియుండునో?

"నాథా! యిఁక నేనెట్లు జీవింపఁగలను? ఇన్నినాళ్ళ
నుండియు శరీరకష్టములెన్ని కలిగినను నాకొమార్తెలుసుఖ
ముగానుండుటంబట్టి నేనుసంతసముతోనున్నదానను వారలనే
నానేత్రములుగా దలంచితిని. నాప్రాణములు వారలతోనే
యుండును. వారలుసుఖముగానుండిన నేనెన్నికష్టములుపడు
చున్నను సుఖముగానున్నట్లే తలఁచుచుంటిని. ఇట్టియెడ
నానేత్రము తేజోహీనమయినది. ఇఁక నేనుభరింపఁగలనా? ఇఁక
నాప్రాణము లెన్నియోదివసములు నిలువఁబోవు. నాప్రేమా
స్పదయగు కుమారితె దుర్భరమగువైధవ్యము ననుభవించు
నెట్లు? అది సుఖపడినది లేశములేదు. దానిసౌఖ్యమంతయు
మంటఁగలిసెనే? మీలోపముచేత నేకదా దానికట్టిగతిపట్టినది.
ఆవివాహమునుగూర్చి వలదని నేనెంతయో బ్రతిమాలుకొంటిని.
నాకుమారుఁడు నీవృద్ధవివాహమునకు సమ్మతింపకుఁడని యెన్ని
యోవిధముల మనవిఁజేసికొనెనుగదా! వానినన్నిటినిఁదిరస్క
రించియావివాహముఁ జేసితిరి. ఒకసంవత్సరమైనను నాతనయ
సుఖింపఁగలిగినదా? దానిభర్తయు, నాఁడుబిడ్డయుఁ జెట్ట
రానికష్టములు వెట్టుచుండినను దానిని మనముచూచుటకుగూడ
నోచుకొనకపోయితిమి. నాకున్నదుఃఖము మీకుండినచో
నిట్లుండఁగలరా? మీహృదయ ద్రఢిమ చాల యెక్కువైనది.

కానియెడల నింతనిర్దయయా? దానిఁజూడనిచో నేనిఁక జీవింపఁజాలను. నాకొమార్తెను జూపింపుఁడు. దానిగొంతు సన్యాయముగాఁ గోసితిరి. దానియుసురు మనయిద్దఱమును బోసికొంటి" మనియేడువఁదొడంగెను. ఈమెయెవ్వరు? మనవిశ్వనాథశాస్త్రి భార్యయే! వారికీగతిపట్టియాగ్రామమునను౦డిరి. ఆమెతలపోయు విచారము తనరెండవకుమార్తెయగు సుగుణమణిని గూర్చియే శాస్త్రిమౌనమునువహించి యేదియు మాటలాడకుండెను. ఇంతలో నాతనివిలాసముగల కవరునొకదానిని టపాబంట్రౌతు శాస్త్రిగారికిచ్చెను. ఆ కవరునుజించి యిటులఁజదువుటకుఁ బ్రారంభించెను.

"మిత్రమా! తమయాత్మజయగు సుగుణమణి పతివియోగజనితమనోవ్యధచేఁ బ్రబలవ్యాధిపీడితయై యాషాఢ బ ౭ లు భానువారమురోజున నిహలోకమును వీడినది.
అషాఢబ ౧౨ లు.

వి. శ్రీరామశర్మ."

ఈలేఖను జదువునప్పుడు సత్యవతి యక్కడనే యుండినందునఁ గొమరితమరణ వార్తను వినుటతోడనే నామెకు గుండెలు బ్రద్దలైనటులఁ దోఁచెను. ఆమె యలవిగాని దుఃఖముతో నెలుఁగెత్తియేడ్చుచుండెను. ఇదివఱకు కుమార్తెవైధవ్యమునుగూర్చి విచారించుచుండఁగా "గోరుచుట్టుపై రోకంటిపో"టను నటుల నీదుఃఖకరమగు మరణవార్త విన

వచ్చెను. ఇటులేడ్చి యేడ్చి యామె యిలాతలంబున స్పృహదప్పి పడియుండెను. శాస్త్రి తగిన యుపచారముల నెఱపి యామె కుపశాంతిఁ గలుగఁ బ్రయత్నించెను. కాని యామె కదలలేదు. ఆమెకు సుగుణమణిపై నధికప్రేమగలదు. రుక్మిణికంటె సుగుణమణి యధిక సౌందర్యవతియైయుండెను. గాఢప్రేమచే నామె యట్టియవస్థ పాలయ్యెను. సుగుణమణి మరణసమయమునం దామెకుఁ జూచుటకైనను దటస్థింపకపోయినది. ఆమెకు లోకమంతయు నంధకారమయముగాఁ దోఁచుచుండెను. భూమియు, వృక్షములు, భవనములు మొదలగునవి యన్నియు గిఱ్ఱునఁ దిరుగుచున్నట్లామెకు గోచరించుచుండెను. ఘోరతరమగు దుఃఖవార్త యకస్మాత్తుగాఁ జెవిఁ బడుటవలన మానవులందుఁ గొందఱికిట్టి యవస్థ కలుగుట సహజము. కఠినహృదయులుగాక పరులయందు సయితము దయయుండు వారలకిట్టిది కలుగుచుండును. మఱియు నీమె రోగపీడితగా నుండుటగూడ మఱింతతోడయ్యెను. పాషాణహృదయులెట్టి ఘోరవార్త వినినను నీస్థితిని బొందఁజాలరు. ఆమెకొంతసేపటికించుక కదలెను. విశ్వనాథశాస్త్రి యామె సమీపమునసే కూర్చుండి విచారించుచుండెను. కొంతతడవైనపిమ్మట నామె కనులఁదెఱచెను. ఆమె తదేకదృష్టితో భర్తముఖము వంకఁ జూచుచుండెను. ఆమె యేదియో చెప్పఁదలఁచినటుల ముఖమునఁగనఁబడు భావముచే నామెభర్తగ్రహింపఁగలిగెను.

శాస్త్రి—"నీవు నుడువఁదలఁచినదంతయు వచింపు" మని బిగ్గరగాననెను. ఆమె వచింపఁదలఁచి యుండెనుగాని తన యభిప్రాయమును వెలిఁబుచ్చుటకు సరియైన తెలివి లేదు. భర్త యింతలో నిటుల జరుగుటజూచి భార్య మరణావస్థ యందుండెనని గ్రహించెను. ఆమె బ్రతుకునన్న యాశ యేమాత్రము నాతనికి లేకుండెను. ఈభయంకర రంగమునకంతకు సూత్రధారుఁడ నేనేగదా యని చింతించుచుండెను. ఎట్టులనో కష్టపడి తనప్రాణనాథుని కరమును దనహస్తమునం దుంచుకొనెను. ఆమెనయనములనుండి బాష్పములు వర్షధారలపగిది నెడతెగక వెడలుచుండెను. ఆమె యెంతయో శ్రమపడి యస్పష్టధ్వనితో "సు—గు—ణా—మ—ణి—నేను—మ—రణించు—చు—న్నా—ను.—నా—కుమా—రుఁ—ను—ఆ—నంద—సౌఖ్యము" ఇఁకఁ జెప్పలేకపోయెను. శాస్త్రి యుద్ధరిణితో శీతలోదకము నామెనోటియందుఁ బోసెను. వానినిఁ జప్పరించి "ఆనంద—రావు—మీరు—సఖ్యము—గానుండుఁ డు.—ఆనంద" ఇంతకంటె వచింపఁజాలకపోయెను. నేత్రము లటు నిటు దిరుగుచుండెను. ఆమె బ్రతుకునటులఁ గాన్పించుటలేదు. వీరియవస్థవిని యాగ్రామమునందలి వారలాగృహమునందుఁ గిక్కిరిసియుండిరి. సత్యవతి నాసమయమందెట్టి కఠినహృదయుఁడు చూచినను నవనీత హృదయుఁడు గాకమానఁడు. ఇఁక జాలిగుండెగలవారలసంగతి చెప్పనక్కఱయే లేదు. వచ్చినవార లామెయం

దుఁ బ్రేమఁగలవారగుటచే నామెమరణించునని చింతించుచుండిరి. ప్రభాకరుఁడు నయిత మీకష్టమునుజూడఁ జాలక శీఘ్రగామియై యస్తాద్రి కుహరంబునకుఁ జేరెను.

సద్గుణములుండినవారలను సుగుణవంతులు ప్రేమించుట సహజము. సీత, దమయంతి మొదలుగాఁగల మహాపతివ్రతలను మనముచూడకపోయినను వారినడవడులను వారిమాహాత్మ్యములను వర్ణించు గ్రంథములు చదివినంతమాత్రముననే వారలను మనము భక్తితోఁ బూజించుచుంటిమి. సత్యవతిని గాంచుటచేతను నామెగుణమును వారు బాగుగా గ్రహించుటచేతను నాగ్రామవాస్తవ్యులు ప్రేమించిరనుటకు సందియము లేదు. ఇఁకనామె యొకగడియలోనే మరణించునని వారలు గ్రహించిరి. ఆమె మరణావస్థ ననుభవించుచుండెను. ఈకష్టమును వారు చూడఁజాలకపోయిరి. అత్తఱి నామెప్రాణవాయువులు మహావాయువునందు లీనమయ్యెను. ఆమెనేత్రములు మూయఁబడి నిశ్చలములైయుండెను. అయ్యో! మఱల నానేత్రములు తెఱువఁబడునా? ఆమెయప్పటికి శాంతముగా నిద్రించుచున్నటులుండెను. అందఱును శోక బాష్పపూరితనయనులగుచుండిరి. తదనంతరము జరుగవలసినవన్నియు నెఱవేర్పఁబడెను. ఆగ్రామవాస్తవ్యులామెకై మిగులఁ జింతించిరి. విశ్వనాథశాస్త్రి, భార్యయుఁ గుమార్తెయు మరణించినందులకు దుఃఖించుచుండెను. శాస్త్రి యాగ్రామవాస్తవ్యులకుఁ దెలుపకయే యొట

కోపోయెను. సత్యవతిని నామెగుణగణముల నాగ్రామవాస్తవ్యులుమఱచుటలేదు. అట్టియెడ విశ్వనాథశాస్త్రి యామె నెట్లు మఱువఁగలఁడు? ఇంక నెట్లు జీవింపఁగలఁడు? సతీసుతవియోగ దుఃఖభర మనుభవింపఁజాలక తానెందైనబడి ప్రాణములఁ బాయుట కేగెనేమో? ఎవరు చెప్పగలరు?

తొమ్మిదవ ప్రకరణము.

ధనముకంటె విద్యయే శ్రేష్ఠతరము.

చంద్రపురమున కిరువదిమైళ్లదూరమున భద్రపురి కలదు. ఆగ్రామవాస్తవ్యుఁడైన యొక వైశ్యునియొద్ద నానందరావు గుమాస్తాపనిఁ జూచుచుండెను. ఆతఁడు నౌకరివిషయమై తనయజమానుఁడు మెచ్చుకొనునటుల నేర్పుతోఁ బనిఁజేయుచుండెను. ఆనందరావు నందా వైశ్యునికి గట్టినమ్మకము గలదు. అతఁడు ప్రవేశించి కొద్దికాలమైనను దగిన సుగుణము వివేకము, విధేయత, యాతనియందుండుటచే యజమానుని దయకుఁ బాత్రుఁడయ్యెను. ధనముకంటె విద్యయే శ్రేష్ఠతరము. ఆపదసమయములం దుపయోగకారి. తండ్రి గృహమునుండి వెడలగొట్టినను.చేత నొకకాసువీసమైన లేకపోయినను దనపొట్టఁబోసికొనఁగలిగినది విద్యవలననే. విద్యతో సమమగునది యేదియులేదు. ఇప్పుడు మనయొద్దధనముండినను

జోరులచే నపహరింపఁ బడినప్పుడు ధనహీనులమగుదుము అందుచే మనము సుఖమును బడయఁజాలక పలుకష్టముల పాలగుదుము. అట్టి యాపత్సమయములందు రక్షింపఁదగిన యమూల్యధనము విద్యయే. విద్యారహితుఁడైనచో భిక్షాటనముతప్ప వేఱుమార్గములేదు. ఈ భిక్షాటనమైనను మనదేశమందుఁ గలదుగాని యన్యదేశములయందు లేదు. ఈవృత్తి గౌరవనీయు లాచరింపఁదగినది కాకపోవుటచే విద్యావిహీనులకు రక్షణములేదు. చోరులపహరించుటకుఁగాని, సోదరుల భాగములందు బంచుటకుగాని, బలవంతపఱచి లాగుకొనుటకుఁగాని విద్యాధనము స్వాధీనమగునదికాదు. ఇట్టి యమూల్యమగువిద్యాధనమున్నచో నేసమయమందునుగష్టములుగలుగనీయక కాపాడుచుండును. ఆనందరావునకిట్టి విద్యయుండుటచేతనే జీవనము సుఖముగా జరుగుచుండెను. అతనికి సోదయగు సుగుణమణి మరణించిన సంగతి తెలియును.

అతనికిఁ దల్లిదండ్రులజాడ యింతవఱకుఁ దెలియలేదు. తల్లిదండ్రులు ఋణబాధచే నాస్తియంతయుఁ బోఁగొట్టుకొని యెక్కడికో పోయిరనిమాత్రము తెలియును. తల్లిదండ్రులను జూడవలెనని యాతఁడు ప్రయత్నముచేసెనుగాని సఫలముకాలేదు. అందుచే లోలోనదుఃఖించుచుఁ గాలక్షేపముఁ జేయుచుండెను. ప్రతిదినము నాగ్రామమున కనతిదూరమునఁగల వేణుగోపాలుని యాలయమునకు వెళ్ళుచుఁ జిత్తశాంతిఁ జేసి

కొనుచుండెను. తల్లిదండ్రులను జూచుభాగ్యము తనకిఁకఁ గలుగదనియు, సోదరినిఁగూర్చియు, విచారించుచుండెను. ఆ గ్రామమునందలి ప్రముఖులానందరావు సత్ప్రవర్తనను సద్గుణములనుగుఱించి మెచ్చుకొనుచుందురు. ఇంతియగాక యాతనియందు దయగలిగి స్నేహముగానుందురు. చంపకప్రసూనమునందలి పరిమళమును రసజ్ఞులు గ్రహింపఁగలరుగాని యన్యులు తెలిసికొనగలరా? సంపెఁగతావినిఁ దుమ్మెద గ్రహింపఁజాలనట్లు నాతనిసుగుణగణమును దండ్రి గ్రహింపఁజాలఁడయ్యె. ఇక్కడివారలతని ప్రవర్తనముగుర్తెఱింగియుంటచే నాతనికే సహాయము కావలయుననినను జేయుటకు సిద్ధముగా నుండిరి. వ్యర్థపుమాటలన్నియో పలుకుచుఁ గార్యాచరణమున వెనుకంజవేయు వాక్శూరులవలెగాక సజ్జనులు తామునుడువు పటువున నే కార్యాచరణమునఁగూడఁ బ్రవర్తింతురు.

పదియవ ప్రకరణము.

పశ్చాత్తాపము.

భద్రపురికిఁ దూర్పుభాగంబున నొకయఱమైలు దూరమునందు వేణుగోపాలుని యాలయముకలదు. అచ్చటి యర్చకుఁడు సాయంకాలము ౬ గంటలకే దీపారాధననివేదనము మొదలగు నిత్యకృత్యములు నిర్వర్తించి గృహమునకు వెడలుచుం

డును. ఆ దేవాలయమునకు జనులు వచ్చుచుండుటలేదు. ఈకాలమున నాలయములకు గౌరవమెక్కడిది? ప్రతిమనుజుఁడును " దేవాలయమునకు వెళ్ళినఁ బ్రయోజనమేమి? అక్కడశిలయేగదా యుండునది. ఱాయి దేవుఁడెట్లుకాఁగలఁడు?" అని ప్రశ్నలు వేయుచుందురు. "ఆలయములనుగట్టించినవారుమూర్ఖులు. దేవుఁడు లేఁడు. పుణ్యపాపములు లేవ"ని యనేకవిధములఁ దలంచు నీకాలమున దేవాలయములందు లక్ష్యమెట్లుండును? మనకున్నంత జ్ఞానముకంటెఁ బూర్వులకు నెన్నోరెట్లతిశయజ్ఞానము కలదు. వారి యభిప్రాయములను గ్రహింపఁజాలక వారవివేకులనుట మనయవివేకమును సూచించుచున్నది. మన మీఁతనభ్యసింపఁదలఁచినచోఁ బ్రథమమునందు మనము మునుఁగకుండనుండఁగలనీటియందుఁ బ్రయత్నముఁ జేయుదుముకాని యగాధమునందు నేర్చుకొనుచుండుట లేదు. ప్రతివిషయమునందును గ్రమముగా వృద్ధిఁజేయవలయునేకాని యొక్కపర్యాయమే తనకుమించినకార్యముఁ జేయువానికపాయము సంభవించుట నిక్కము. రూపదర్శనమగుచున్నప్పుడే వస్తుతత్త్వమును గ్రహింపఁజాలనివారలు రూపరహితమగు పదార్థతత్త్వమును గనుగొనుట యెట్లు? అజ్ఞానదశలో నుండువారలకు లక్ష్యము చిక్కగానుండఁగలందులకు నొకరూపమును గల్పించియదియే భగవంతుఁడనియు, నాయన దేవాలయమునందుండుననియు, నక్కడికి వెళ్ళినచో మోక్షముకలుగుననియు, నొకసమ్మకము.

కలుగుటకుఁ గాను మనపూర్వు లాలయములను నిర్మించిరి. అజ్ఞానులకిది ప్రథమసోపానము.

మనమెక్కువజ్ఞానమును సంపాదించి భగవంతుఁడు దేవాలయములయందేగాక యాయన యంతటను వ్యాపించి యుండుననియు, సర్వజీవులయందునుగలఁడనియు, సర్వవ్యాపకుఁ డనియు నీమొదలగు సద్విషయములను గ్రహించి యాత్మానుభవము గలవారలై చరించువారికి దేవాలయములతోఁ బనియుండని మాటవాస్తవము. ఆలయములున్నంత మాత్రమున జ్ఞానుల కెట్టియాటంకములును లేవు. జ్ఞానుల కక్కఱ లేనిచోఁ బ్రపంచమునం దజ్ఞానులు లేరా? వారికెట్లు భక్తి కలుగవలెను? ధూమశకటంబునఁగల మొదటితరగతియందుఁ గూర్చుండ వాంఛించు ధనికుండు నిర్ధనుల కుపకరించుట కేర్పఱచిన తక్కువతరగతు లనవసరమని తలంపఁజెల్లునా? ప్రపంచమునంగల మానవులందఱు సంపూర్ణజ్ఞానవంతులుగా నుండఁజాలరు. ఆకారణమున మనపూర్వు లేతరగతి వారల కెయ్యది యవసరమో దానికిఁ దగినటుల నధికారతారతమ్యమునుబట్టి సాధనముల నేర్పఱచిరి. జ్ఞానపూర్ణులైనవారలు దేవాలయములకు వెళ్ళకుండ నుండవచ్చును. ఇప్పటికాలమునందలి జనులు మూఢభక్తి జ్ఞాన భక్తియను రెంటిలోనొకటి యైనను లేక "రెంటికిం జెడినరేవని" చందమున జ్ఞానకర్మలకు

రెంటికి దూరులగుచున్నారు. ఇందుచే నాదేవాలయమునకేఁగు వారంతగాఁ గానుపింపరయిరి.

నాఁడమావాస్యయగుటచే గాఢాంధకారము దట్టముగా నెల్లెడల నలమికొనియుండెను. మేఘములు నీలవర్ణముం దాల్చియుండెను. నక్షత్ర మొక్కటియైనను గాన్పించుటలేదు. వాయు వతితీవ్రముగా వీచుచుండెను. ఆవాయుతాడనముచే వృక్షము లొకదానికొకటి యొఱసికొనుచుండుటవలనఁ గలిగిన ఘెళఘెళారావములు వీనులు బ్రద్దలగునట్లు చేయుచుండెను. మేఘములు వేగముగా సంచారముఁ జేయుచుండెను. విద్యుత్కాంతు లొక్కొక్కపరి బయలువెడలి యంతలో నడఁగుటచే నంధకారమునందలి మోడులు. చోరపురుషులా యను భయమును బాంధులకుఁ బుట్టించుచుండెను, మేఘమప్పుడప్పు డతి భయంకరముగా గర్జించుచుండెను. అప్పటిస్థితినిఁ జూచినచో నధికవర్షము కురియునని తోఁచుచుండెను. ఆసమయమునందు బాంధులు వర్షోపద్రవమును దప్పించుకొనుటకైకడు వడివడిగా నడచి సమీపమందుండు గృహములకుఁ జేరుచుండిరి. వర్షము ప్రారంభమయ్యెను. క్రమక్రమముగా వృద్ధిగాఁదొడఁగి గంధసింధురకరంబులంతటి ధారలచే వర్షము మిక్కుటముగాఁ గురియుచుండెను.

ఇట్టిసమయమున నొక పథికుఁడు భద్రపురినుండి దేవాలయమునకేఁగు మార్గమున నడచుచుండెను. ఆతఁ [illegible]

కుఁగాని వర్షమునకుఁగాని శీతానిలమునకుఁగాని మఱిదేనికిని వెఱచుటలేదు. ఆతఁడిట్టి సమయమున గ్రామాభిముఖుఁడు గాక తన నిర్దేశ ప్రదేశమునుగూర్చి నడచుచుండెను. ఆ కటిక చీఁకటి యాతనికి భయమును బుట్టింపఁజాలదయ్యెను. ఈసమయమున గ్రామపరిసరప్రాంతములనుండువారలు గ్రామమును జేరుచుండ నీపాంథుఁడు గ్రామమునుండి యెటకోపోవుచుండుటఁజూడ నక్కజముగానున్నయది. ఇప్పుడు ౯ గంటలయియుండవచ్చును. ఆతఁడు దేవాలయము సమీపించి కవాటములు దెఱచుకొని యందుఁబ్రవేశించి స్వామికెదుట నిలువబడి ధ్యానముఁజేయుచుండెను. ఆతఁడుదీర్ఘ విచారమును బొందువానివలెఁ గనుపడుచుండెను. తుదకిటుల వేఁడుకొనఁదొడంగెను

"దేవా! నేనుజన్మమెత్తినది మొదలింతవఱకుఁ బాపకార్యముల నాచరించియుంటినేకాని యొకపుణ్యకార్యమైనను జేసియెఱుఁగను. నేను జేసిన పాపములను క్షమాపణఁగోరి తమయెదుట నివేదించుకొనుచుంటిని. నేను డాంబికమునే ఘనముగానమ్మినాకు శక్తిలేకపోయినను ఋణములు జేసి కార్యములను జయప్రదముగాఁ జేసియుంటిని. నాప్రథమ పుత్రికవివాహమున కమితముగా ఋణముఁ జేసితిని. మాయింట నేస్వల్పకార్యమునకైన నెంతయో ధనమును వ్యయముఁ జేసితిని. ఇంకనునాకలవడిన వ్యభిచారదోషముచే నాధనమంతయు నేలపాలుచేసితిని. నాశరీరబలమంతయు నశించెను. నా రెండవకుమార్తె సుగు-

ణమణిని వృద్ధునకొసంగఁ గూడదని నాకుమారుఁడును నాభార్యయు నెంతయో చెప్పిరి. వానిని లక్ష్యపెట్టక పోయితిని. నామూఢబుద్ధియావివాహమునకేసమ్మతింపఁజేసినది. అందుచే నామెభర్త వయోవృద్ధుఁడగుటచే సంవత్సరము లోపలనే గతించెను. నాకుమార్తెగొంతు నన్యాయముగాఁ గోసితిని. అప్పుడువారు చెప్పిన నీతులను నేను మూఢుఁడనగుటచేఁ గ్రహింపఁజాలకపోయితిని. నాకుమార్తెయైనను సజీవురాలైయుండక నామెయుఁ బరలోకమునకరిగినది. కొమరితమరణించినవార్తనువిని నాభార్యమరణించినది. నాకుమారుని గృహమునుండి వెడలఁగొట్టితిని. సర్వము నాశముఁ జేసికొంటిని. ఆముదుసలికి నాచిన్నికొమరిత నిచ్చుబుద్ధి నాకేలపుట్టె? అప్పుడు నేను దుష్టులను మంచివారలుగను, సన్మార్గులను దుష్టులుగను ధనమదాంధతచే నమ్మి భ్రమపడితిని. ఇందుచే నలవిగాని కష్టనష్టములనెన్నిటినో పొందితిని. నాకుఁదగిన ప్రాయశ్చిత్తమైనది. ఈదుష్టునకు, ఈవంశనాశకునకు, ఈపాతకునకీశిక్షతగినదియే! ఎంతమందియో పుణ్యాత్ములునావలననిష్కారణముగా గతించిరి. మఱియు నిట్టిదుష్టాత్ముఁడనైననన్నుఁబ్రపంచమునందుండనిచ్చినచో నింకనెన్నిపాపములఁ జేయుదునో కదా! స్వామీ! నేను జేసినపాపమునకు శాంతికలదా? తండ్రీ! నామొఱాలకించి పుణ్యమార్గమునుఁ జూపుఁడు. నేనుదానిని సంతోషముతో ననుసరింపఁగలను. పాపము నందు నాశము

గలదని నాయనుభవముచే గ్రహించితిని. తమ యనుగ్రహముచే నాహృదయమిప్పుడు నిర్మలమైయున్నది. నాహృదయమునావరించియున్న యజ్ఞానతిమిరము భవత్ప్రభాకర దర్శనంబుచేఁ బటాపంచలైనది. ఇందుచేనిప్పుడు సత్యమును గాంచఁ గలిగితిని. ఇప్పుడు నాకు వేయిరూప్యము లిచ్చెదననినను నల్పమగునొక పాపకార్యమైనఁ జేయుటకు నాహృదయ మింక నంగీకరింపదు. నీకృపారసముచే జ్ఞానమును బొందితిని.

భక్తకల్పద్రుమా! నాపాపములను క్షమించి నన్నుఁ గృతార్థునిఁ జేయుడు. శరణాగతత్రాణబిరుదము వహించిన నీవు నావంటిదీనుల రక్షింపఁజాలవా? నాకుమారుని నాకు గనుపడునటులఁ జేయుము. నాకోర్కె నెఱవేర్పుము.

కుమారా! నీవైనను దిరిగి నాకడకువచ్చుట పౌరుషహీనమనితలఁచితివా? నీవు సన్మార్గుఁడవే యగుదువు. నేను నీచెలియలి పరిణయమునుగూర్చి నిన్నెంతతూలనాడినను నొక మాటైన మాఱాడకయుంటివి. నీవింటియందుండుటను సమ్మతింపనంతటిదుర్మార్గుఁడనైనప్పుడు నీవేమిచేయఁగలవు? ఆదోషమంతయు నాదియే. నీవంటిసత్పథగామియగు తనయుఁడు వేయిజన్మములెత్తినను నాకులభించునా? నీవైనను సజీవుఁడవై యుంటివో లేవో కదా! నాయదృష్టమెట్లున్నదో భగవంతునకే యెఱుక.

ఆర్తత్రాణపరాయణా! నాకుమారునిఁ జూపింపనిచో నాప్రాణములింక నిలుచుట దుర్లభము. వానితల్లి తనకొమార్తె మరణవార్త వినినంతనే ప్రాణత్యాగముఁ జేసినది. నేనెట్టి కఠినాత్ముఁడనో కాని పలువురి చావువినియుఁ, జూచియు ధరపై సజీవుఁడనై యుంటిని. నాకు వేగముగ మరణమో, లేక కుమారసందర్శనమో, మీచిత్తము వచ్చినటులఁ జేయుఁడు."

అని పలువిధములఁ జింతించుచు నేలపైఁగూలఁబడెను. శబ్దమేదియుబయటకు వచ్చుటలేదు. నిశ్చేష్టితుఁడై యుండెను. ఇంతలో నొకమానుషవిగ్రహ మాతనిచెంతకరిగి శైత్యోపచారములు జరుపుటచే నాతనికిఁ దెలివివచ్చెను. వచ్చుటతోడనే తిరిగి యావిగ్రహమాతనికిఁ గనఁబడలేదు. ఇట్టి నిశీథసమయమున నేనుగాక యితరు లిచ్చోటికి వచ్చువారలెవరని పలువిధముల నూహించుకొనుచు భగవంతుని కనేక వందనములు జేసి తలుపులుమూసి బయలుదేరెను. వర్షము వెలిసెను. గ్రామమున కనతిదూరములో నుండఁగా దేవాలయమున నీతనికి శైత్యోపచారములొనర్చిన నామానుషవిగ్రహమాతని పాదములకు నమస్కరించి "తండ్రీ! నన్ను క్షమించి కృతార్థునిఁ జేయుఁ"డని వేఁడుటనాతఁడెఱింగి దిగ్భ్రాంతితోఁ జూచుచుండెను. ఆమానుషవిగ్రహము, "నేను నీకుమారుఁడనగు నానందరావును. మీరు విచారించవలసినపని లే"దని విన్నవించుకొనెను

తండ్రియగు విశ్వనాథశాస్త్రి కుమారునిఁ గౌఁగిలించుకొని యానందబాష్పములు విడుచుచు నమితాహ్లాదముతో "వేణుగోపాలస్వామియే నిన్నిటకుఁ దీసికొని వచ్చియుండునని తలఁచెద. కుమారా! నన్ను క్షమింపుము. నేను నిన్ను గృహమునుండి వెడలఁగొట్టి యనేకకష్టముల పాలు జేసితిని. నాపై దయయుంచు"మని సంతసముతోఁ బలికెను.

"తండ్రీ! మీరిటుల తనయుఁడనైన నన్నుఁగూర్చి పలుకవచ్చునా! మీరు జనకులు గనుక నన్ను క్షమియింప నర్హులరు. నన్నిప్పుడు మీరాదరించినందులకు సంతసించితిని. నాజన్మము సఫలమయ్యెను. నేఁడు సుదినమగుటచేఁ దమదర్శనము నాకు లభించినది."

ఇట్లిరువురు సంభాషించుకొనుచు సంతోషంబున నుప్పొంగుచు నడచుచుండిరి. అప్పుడు వారిసంతసమునకు మేరయే లేదు. ఇంతలో నానందరావుని స్వగృహము సమీపించుటచే వారలాభవనమునఁ బ్రవేశించిరి.

పదునొకండవ ప్రకరణము.

ఆహ్లాదము.

మఱుచటి దినమునకే యానందరావు తండ్రి యటకు వచ్చినవార్త యక్కడివారలందఱకును దెలియవచ్చెను. ఆనందరావు సంతోషముతో నుండుటచే నాతని స్నేహితులు మిగుల సంతసించిరి. నాఁడు తండ్రికొడుకులు క్రిందటి దినమున జరిగిన కథనుగూర్చి యిట్లు ముచ్చటించుకొనుచుండిరి.

"కుమారా! నాఁటిరాత్రి నీవామార్గమున నుండుటకుఁ గారణమేమి!"

"తండ్రీ! నేను ప్రతిదినమును నాపనులు ముగించుకొని ప్రొద్దుగ్రుంకకమునుపే దేవాలయమున కేగుచుందును. నా యజమానుఁడు నాయందు దయగలిగి యుండుటచే నేనెప్పుడేగినను నాయన యేమియుననుటలేదు. ఇటులజరుగుచున్నది కదా యని నేనాయన పనులను జేయుటలేదని తలంపకుఁడు. నాయజమానునిసర్వకార్యముల నిర్వర్తించుటయందు నేనప్రమత్తుండనై కల్మషరహితముగ నాస్వకార్యములట్లు జేయుచుంటిని. అందుచే నేను బ్రొద్దుగ్రుంకకమునుపే గృహమునకు రాఁగలుగుట తటస్థించును. నిన్నటిదివసమున బనులధికముగా నుండుటచే బ్రొద్దుపోయినపిమ్మట దేవాలయమునకు వెళ్లి వంద

నాదిక్రియలు జరిపి యింటికిఁబోఁ బ్రయత్నించుతఱి వర్షము వచ్చుటచే నందొకప్రక్కఁగూర్చుండి భగవద్ధ్యానానురక్తుఁడనై యుంటిని. అట్టితఱి మీరాభగవంతుని సన్నిధినిఁ దమవిచారచారిత్రమును వెలిఁబుచ్చుచుంటిరి. ప్రతిమనుజునకుఁ దనజీవితమునందు సింహావలోకనముగర్తవ్యమని నేను తలంచుటచే మీధ్యానమునకు భంగముఁగలిగింపలేదు. కొంతతడవైనపిమ్మట మీరుచలికిలఁబడి మాటలాడక నిశ్చేష్టితులై యుండుటఁ జూచి మీకుపచారముల నాచరించితిని. పిమ్మట తమవెంటనే నేనును బయలువెడలితిని. ఇట్టినాయనవరత భగవద్ధ్యానానురక్తిచేఁ దమదర్శనలాభము నాకులభించినది. భగవంతుని నమ్మినవారికిఁ జేకూఱనిదొకటి కలదా! నేఁడునాకుఁ బవిత్రదినమనితలఁచెద. తండ్రీ! మీరిక్కడికేటుల రాఁగలిఁగినది దయయుంచి తెలుపఁగలరా?”

“కుమారా! మేము హేమపురము నుండిలేచి చంద్రపురమునందుంటిమి. అక్కడ మీతల్లియు నేనును గొలఁది దివసములు నివసించియుంటిమి. అట సుగుణమణియొక్క మరణవార్త వినినంత మీతల్లి ప్రాణత్యాగముగావించికొని సుగుణమణింగలయఁ బరమునకేఁగె.”

అనిచెప్పినంత నానందరావు దుఃఖింపఁదొడఁగె. విశ్వనాథశాస్త్రియు విచారమున మునింగెను. అంతఁగొంతవడి యూరకుండి, తిరిగి తండ్రి, కుమారునిఁజూచి-

“ప్రియకుమారా! నీహితోపదేశము వినకపోవుటచే మనకట్టికష్టములు సంప్రాప్తమయినవి. అలనాఁడు రావణాఢ్యుఁ డహంకారముచే భార్యాది బంధువినాశముఁ బొందినటుల నేనును నహంకారముచే నట్టి వినాశము నే బడసితిని. గతించినదానికి వగచిననేమిలాభము? గతజలసేతుబంధనముకదా! నీతల్లి మరణించినపిమ్మట నీగ్రామమున నాలుగుదినముల క్రిందటఁ జేరితిని. నేనెప్పుడును నిర్జనప్రదేశమునందుండెడివాఁడను. నాపాపమునకు శాంతి గలుగునేమోయని సర్వపాపహరుఁడగు వేణుగోపాలునిదర్శనమునకు నిత్యమును రాత్రులయందు వెడలుచుంటిని. నాప్రాప్తముచే నాఁడునిన్నుఁ జూచుభాగ్యములభించినది.”

ఇటు లాదివసమంతయు వారికష్టసుఖముల నొకరికొకరు తెలిపికొనుచుండిరి. పిమ్మటఁ గొంతకాలమునకు విశ్వనాథశాస్త్రి యానందరావునకు వివాహముఁ జేయుటకు నిశ్చయించెను. అదివిని యాగ్రామవాస్తవ్యు లానందరావుపైఁ గల ప్రేమచే నాతనికి వలయుసహాయమును జేయఁదలంచిరి. ఈ వివాహవార్తయు, విశ్వనాథశాస్త్రి కుమారునిసమక్షమునందుండెనన్న వార్తయుఁ గ్రమముగా హేమపురమునకుఁ గూడదెలిసెను. అక్కడి ధనసంపన్నులు గుణవంతులు ధనధాన్యములను వివాహమునకై యొసంగిరి. సర్వముసిద్ధముగా

జేయఁబడెను. శుభలేఖలు బంధుమిత్రాదులకందఱకును బంపబడెను. వెంకట్రావుగారికిని శుభలేఖనంపియుండిరి.

పంద్రెండవ ప్రకరణము.

పరిణయము.

భద్రపురియందు నివాసముఁజేయుచుండిన సదాశివుని యింట నేఁడుమంగళవాద్యములు మ్రోగుచుండెను. బంధుగులు పెక్కండ్రు వచ్చియుండిరి. ఈతని కుమార్తెయగు నన్నపూర్ణ నానందరావునకిచ్చి వివాహముఁ జేయుచుండిరి. ఆగ్రామమునందలి ప్రముఖులు, బంధువులు, స్నేహితులు నేలోపమును జరుగకుండఁ జూచుచుంటచే వివాహమతివైభవముగా నెఱవేర్పఁబడుచుండెను. అన్నపూర్ణయుఁజక్కనిదై యానందరావునకెంతయుఁదగియుండెను. రూపమునందొకరికొకరు తీసిపోవుటలేదు. ఈవివాహమహోత్సవమునకు వేంకటరావుగారును, రుక్మిణియువచ్చియుండిరి. రుక్మిణి, దేశాంతరగతుఁడగునన్న తిరిగి తనకుఁగనఁబడుటయేకాక వివాహమగుటసయితముచూచుచున్నందులకమందానందముం బొందుచుండెను వివాహము జయప్రదముగా నెఱవేరెను. తగిన సత్కారములం బొంది బంధుగులు వెడలిరి. వేంకటరావును రుక్మిణియుఁదగిన

సన్మానములను బొంది ప్రయాణోన్ముఖులైరి. పిమ్మటఁ గొంతకాలమున కానందరావు పుత్రవంతుఁడయ్యెను. ముద్దులమనుమనిఁ జూచుకొనుచు విశ్వనాథశాస్త్రి సుఖముగా నుండెను. విశ్వనాథశాస్త్రి కిప్పటికైనను బుద్ధివచ్చి సన్మార్గమునకు మరలినందున నా గ్రామవాస్తవ్యు లాయనను మిగుల గౌరవముతోఁ జూచుచుండిరి. ఆనందరావు, సౌందర్యవతియు సద్గుణవతియునగు భార్యతో సుఖముగఁ గాలమును గడపుచుండెను.

శ్రీ * శ్రీ * శ్రీ
శ్రీ * శ్రీ
శ్రీ

పౌండరీకమాహాత్మ్యము.

యోగ్యతాభిప్రాయముల సంగ్రహము.

జగద్విఖ్యాత చారిత్రులగు జయంతి రామయ్య పంతులుగారు తెలిపినది:—

అయ్యా, మీరు రచించిన పౌండరీక మాహాత్మ్యమును జదివిచూచితిని. భావ సలక్షణముగను, శైలిధారాళముగను నున్నది. పుస్తకము చదువుట కింపుగా నున్నది.

ముక్తేశ్వరము 6-12-1921 }

చిత్తగింపుడు.
జయంతి రామయ్య.

అయ్యా, మీపౌండరీకమాహాత్మ్యమును చదివిచూచినాను. శైలి ప్రౌఢమై మనోహరముగా నున్నది శైలిం బట్టిచూచిన నియ్యది లోయరు క్లాసులలో చదువుబాలురకు పెట్టుటకంత వీలుగా నుండకున్నను హైస్కూలుక్లాసులకు పాఠముగా పెట్టవచ్చునని నేనునమ్ముచున్నాను.

కడియము. 27-9-21 }

గ్రహింపుడు.
చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి
శతావధాని.

శ్రీ రాజా మంత్రిప్రెగడ భుజంగరావు బహద్దరు జమీందారు గారు తెలిపినది:—

అయ్యా! మీచే రచియింపఁబడిన "పౌండరీకమాహాత్మ్యము"ను సాంగముగఁ జదివితిని. ఇందు భగవన్మహిమా విశేష మొండేగాక కవితావిశేషము గూడ నిమిడియున్నవి. కవితా మాధుర్యమునకు వన్నె పెట్టు వర్ణనాంశమి అర్థము కలంకారమైయున్నది. స్వల్పములో మోక్షమను నట్లు బాలురకు భాషాజ్ఞానము చక్కఁగా గలుగఁజేయ దగినదై యున్నది. ఇట్టి గ్రం

థమును బాలురకు బడులలోఁ బాఠముగాఁ బెట్టినయెడల నుపయోగముగా నుండునని నాయభిప్రాయమును వెల్లడించితిని.

ఏలూరు.
21-9-21 }

ఇట్లు,
రాజా. యమ్. భుజంగరావు

మద్రాసు. ఆంధ్రపత్రిక. (౧౩—౮—౨౧)

తెనాలి రామకృష్ణకవి విరచితమగు పాండురంగ మాహాత్మ్యములోని పుండరీకచరిత్రమునందలి కథాంశమునే ప్రకృత గ్రంథకర్తగారు గద్యరూపమున వ్రాసియున్నారు. ఈ గ్రంథము అన్ని విధములను మనోహరమై ఎల్ల వారికిని జదువనింపగు కథాంశముగలదై చక్కని శైలితో సలరారుచున్నదని మాభావము.

మద్రాసు. ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక.

(౧౦. సంపుటము. ౨. సంచిక.)

ఈమని వాసులు మ. రా. శ్రీ అత్తలూరి సూర్యనారాయణ గారిచేఁ బాండురంగమాహాత్మ్యమును బట్టి సంక్షేపముగా వచనరూపమున వ్రాయఁబడినది. సంస్కృతాంధ్రపదజాల మిందు సమానముగా వాడఁబడినది. శైలి మంచిది. భావ సలక్షణమైనది.

గుంటూరు. దే[illegible]

(౩౯. సంపుటము. ౨౬—[illegible])

తెనాలి రామకృష్ణ కవి వి[illegible] పాండురం[illegible] ప్రథమాశ్వాసము తుదినుండి ద్వితీ[illegible] న్నిటిని అత్తలూరి సూర్యనారా[illegible] చిరి. సామాన్యజనులకుకూడ నీ[illegible] తెచ్చుట కిదియెంతయు తోడుపడ[illegible]

శృంగార నైషధసారము.

కవినాథుండగు శ్రీనాథుఁడు రచించిన శృంగార నైషధ కావ్యమును పఠించి సర్వజనసుబోధకంబుగ నుండునటుల మనోహరమగు శైలియందు వచనంబున ముద్రింపఁబడుచున్నది. ప్రతివారును ముఖ్యముగాఁ జదివి యానందింపఁదగిన గ్రంథరాజము. వెల రు 0—12—0

పౌండరీక మాహాత్మ్యము.

శ్రీ తెనాలిరామలింగకవి ప్రణీతమగు పాండురంగ మాహాత్మ్యము నందలి పుండరీక చరిత్ర యంతయు సంగ్రహించి సులభశైలిని [illegible] వ్రాయింపఁబడినది. ఇందలి వర్ణనలు, భక్త్యుత్కృష్టతయు, భావాతిరేకము మొదల గునవి [illegible] చదివితీరవలయును. వెల రు 0—8—0

సుగుణమణి.

ఇది యొక చక్కని నవల. కథాభాగమద్భుతము. కల్పనచమత్కారాశ్చర్యకరము. ప్రతిశాస్త్రజ్ఞులు, పండితులు మిగుల బొగడియున్నారు. ప్రతిమనుజుఁడును చదివితీరవలసిన గ్రంథము. రెండవకూర్పు. వెల రు 0—[illegible]—0

కర్మఫలము.

అనన్యములగు కల్పనలు గలిగి పాఠకుని విచిత్రతర రంగముల సంచరింపఁజేయుచు పరమోత్తమానందము నందింపఁ జేయుచుండును. కథాచమత్కృతిఁ జూడవలయునన్న దీని నెగాంచవలయును. ముద్రణమునఁ గానున్నది.

నివాసము :— అత్తలూరి సూర్యనారాయణ,

ఈమని,

గుంటూరుజిల్లా, మద్రాసుప్రెసిడెన్సి.

శృంగార నైషధ సారము.

కవినాథుండగు శ్రీనాథుఁడు రచించిన శృంగార నైషధ కావ్యమును పఠించి సర్వజనసుబోధకంబుగ నుండునటుల మనోహరమగు శైలియందు వచనంబున ముద్రింపఁబడుచున్నది. ప్రతివారును ముఖ్యముగాఁ జదివి యానందింపఁదగిన గ్రంథరాజము. వెల రు 0—12—0

పౌండరీక మాహాత్మ్యము.

శ్రీ తెనాలిరామలింగకవి ప్రణీతమగు పాండురంగ మాహాత్మ్యము నందలి పుండరీక చరిత్ర యంతయు సంగ్రహించి సులభశైలిని వచనంబున వ్రాయింపఁబడినది. ఇందలి వర్ణనలు, భక్తియుక్తవృత్తియు, శృంగారాతిరేకము మొదలగు నవి చదివి తీరవలయును. వెల రు 0—8—0

సుగుణమణి.

ఇది యొక చక్కని నవల. కథాభాగము మనోహరము. కల్పనాచాతుర్యము కౌతుకకరము. పత్రికాధిపతులు, పండితులు మిగులఁ బొగడియున్నారు. ప్రతివారును జూడను చదివితీరవలసిన గ్రంథము. రెండవకూర్పు. వెల రు 0—[illegible]—0

కర్మఫలము.

అనర్ఘములగు కల్పనలు గలిగి పాఠకుని విచిత్రతర రంగముల సంచరింపఁ జేయుచు నామేయానందము నందింపఁ జేయుచుండును. కథాచమత్కృతిఁ జూడవలయునన్న దీని నెఱుంగవలయును. ముద్రణము గానున్నది.

నివాసము :— అత్తలూరి సూర్యనారాయణ,

ఈమని,

గుంటూరుజిల్లా, మద్రాసు ప్రెసిడెన్సీ.

END OF
TITLE